విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

VISALAANDHRA Phone No. 5301

ఉదయం

Regd No. H. 103

విశాలాంధ్ర

703192

సంపుటి 20 సంచిక 9 | విజయవాడ 16-4-1970 గురువారం | 6 పేజీలు 12 పై.

మీ కండ్ల రక్షణకు, అందానికి
కమల్ కాటుక
వాడండి
అన్నిచోట్ల లభించును
పెద్ద సిటీలో ఏజెంట్లు కావలెను.
తయారుచేయువారు: కమల్ ప్రొడక్ట్స్ బొంబాయి-64 (వెస్ట్)
KAMAL PRODUCTS BOMBAY-64

అపోలో-13వ్యోమగాముల తిరుగు ప్రయాణం ప్రారంభం

షార్ట్ సర్క్యూట్ వల్ల అపోలో-13 లో యంత్రాలకువిఘాతం

హోస్టన్, ఏప్రిల్ 13

హీటర్, లేదా పాడలో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్‌వల్ల ప్రేలుడు సంభవించి అపోలో-13 యంత్రాల నన్నిటికి విఘాతం కలిగివుండవచ్చునని హోస్టన్‌లోని అంతరిక్ష పరిశోధన కేంద్రం వివరులు భావిస్తున్నారు.

ద్రవ రూపంలో వుండే ఆక్సిజన్‌ను వేడి చేసే విద్యుత్ యంత్రం వేడెక్కిపోయి ప్రేలుడు జరిగి వుండవచ్చునని కూడా అనుకుంటున్నారు.

అపోలో-13 లోని ఆక్సిజన్ టాంకులలో 320 పౌన్లు (ద్రవరూపంలో) ఆక్సిజన్‌వుంది. ఆక్సిజన్‌ను వేడిచేసి వాయురూపంలోకి మార్చుకుంటారు.

వాసా విజ్ఞప్తి

అపోలో-13 యాత్రికుల్ని సురక్షితంగా భూమికి తీసుకురావటంలో సాధ్యమైనంతమేరకు అధికారులు ప్రపంచంలోని ఇతర పరిశోధన కేంద్రాలకు విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తి మేరకు ఆస్ట్రేలియా సార్మ్స్ రేడియో టెలిస్కోప్ కేంద్రంతోసహా అన్ని కేంద్రాలు అపోలో-13 సంకేతాలను అందుకోవటానికి సన్నద్ధం అయ్యాయి.

బలహీనంగా వచ్చే సంకేతాలను అందుకునే శక్తి ఆస్ట్రేలియా కేంద్రానికి వుంది.

శాస్త్రవేత్తల ఆందోళన

న్యూయార్క్, ఏప్రిల్ 15

చెడిపోయిన అపోలో-13 లోని వ్యోమగాములు భూమికి తిరిగి చేరుకోవటానికి నిబ్బరంగా, ధైర్యంగా యత్నిస్తున్నారు.

ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న చిక్కులకంటే, భూమి దగ్గరకు వస్తుండగా మరికొన్ని చిక్కులు ఎదురుకావచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. చంద్రశకటంలో వుండి వారిప్పుడు ప్రయాణం చేస్తున్నారు. ఆ శకటం భూమి వాతావరణం ప్రవేశించే సమయం ఉత్కృష్టమయ్యే బ్రహ్మాండమయిన ఉష్ణోగ్రతకి, అందులో వున్న ఫ్లూయిడియం అను విద్యుత్ ఉత్పాదక యంత్రం తట్టుకొని పనిచేయగలదా లేదా? అనే ప్రశ్న శాస్త్రవేత్తల్ని వేధిస్తున్నది.

చంద్రశకటంలో ని ల్వ వున్న ప్రాణవాయువు, నీరు, విద్యుత్‌ను పొదుపుగావాడుకుంటే వాడు భూమిమీద దిగేవరకు సరిపోతుందని అంచనావేస్తున్నారు.

చంద్రశకటంలో వ్యోమగాములకు అవసరమయిన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఆటువిద్యుత్ ఉత్పత్తి యంత్రాన్ని చంద్రతలంపైన కొన్ని ప్రయోగాలకు వినియోగించాలని మొదట అనుకున్నారు.

ఈ యంత్రం ఎలాంటి ఉష్ణోగ్రత కయినా తట్టుకొని పని చేయగలదని అయితే శాస్త్రవేత్తలు అంటున్నారు.

హోస్టన్, ఏప్రిల్ 15

అంతరిక్షంలో ప్రాణాలతో పోరాడుతున్న అపోలో-13 చోదకత్రయం, తమకు ఏకైక ఆధారమైన చంద్రశకట రాకెట్ ఇంజన్ను నాలుగు నిమిషాలపాటు జయప్రదంగా పేల్చి భూమికి తిరుగు ప్రయాణం ఆరంభించారు.

చోదకత్రయం జేమ్స్ లోవెల్, ఫ్రెడ్‌హైసే, జాక్ స్విజర్ట్ శుక్రవారంనాడు అత్యవసరంగా ఫసిఫిక్ సముద్రంలో దిగేందుకు భారతీయ కాలమానం ప్రకారం నేటి ఉదయం 9.08 గంటలకు రాకెట్‌ను పేల్చారు.

సోమవారం రాత్రి మాతృనౌకలో విద్యుత్ సరఫరాను విమానం నందించడం, ప్రాణవాయువు సెల్స్ లీకు కావడంవల్ల ఏర్పడ్డ ఆందోళనకర పరిస్థితి అనంతరం వారు చంద్రునిచుట్టూ పరిభ్రమించి తిరుగు ప్రయాణం ఆరంభించారు.

ఇంజన్ పేల్చడం కనిముషాలు జరిగిందని అంతా సక్రమంగా వుందని భూతల కేంద్ర అధికారులు చెప్పారు.

న్యూజిలాండ్, సోమియా మధ్య నల్లని పసిఫిక్ సముద్రంలో అపోలో నౌకను సురక్షితంగా దించడానికి అనేక క్లిష్టమైన విన్యాసాలు ఉద్దేశించబడినవి. ఆ ప్రాంతానికి అమెరికన్ నౌకలు ఇప్పటికే చేరాయి.

కార్యక్రమం అంతా సక్రమంగా జరిగితే అపోలో 13 శుక్రవారంనాడు భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 10.48 గంటలకు న్యూజిలాండ్‌కు ఉత్తరంగా పసిఫిక్ సముద్రంలో దిగగలదని నాసా కేంద్రం నేటి రాత్రి ప్రకటించింది.

రాకెట్ పేల్చే సమయానికి అపోలో-13 చంద్రుని ఉపరి తలానికి 5 600 మైళ్ళదూరంలో వుంది.

అపోలో నౌక అచ్చితమైన మార్గంలో ప్రయాణం చేస్తున్నది.

లోవెల్, హైసెలను చంద్రోపరితలంపై దింపడానికి అదివో వుద్దేశించిన చంద్రశకట అవరోహణ ఇంజన్‌ను ఇప్పుడు తిరుగు ప్రయాణం ఆరంభించడానికి ఉపయోగించారు. దీనిని పేల్చడంతో త్వరితంగా భూమికి చేరడానికి అవసరమైన వేగాన్ని నౌక పుంజుకున్నది.

మాతృనౌక ముఖం వైపున అమర్చబడి వున్న నాలుగు కాళ్ళ చంద్రశకటం క్రింద భాగంలో ఈ అవరోహణ ఇంజన్ అమర్చబడి వుంది.

సోమవారంనాడు ప్రధాన నౌకలో సంభవించిన వైఫల్యాలు అమెరికా అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో అతి ప్రమాదకరమైనవి.

చంద్రశకటంలో గాలి, విద్యుత్ సరఫరాలు సక్రమంగా పనిచేస్తున్నందుకు వ్యోమగాములు లోవెల్, హైసె మాతృనౌకనువదిలి చంద్రశకటంలోనికి చేరారు. స్విజర్ట్ మాత్రం విద్యుత్ టార్చిలైట్ సహాయంతో మాతృనౌకలోనే వున్నాడు. ఒక బన్సల్‌ద్వారా చంద్రశకటంనుండి ప్రాణవాయువు తీసుకుంటున్నాడు.

తిరిగి ముగ్గురు వ్యోమగాములు మాతృనౌకలోనికి తిరిగి రావలసివుంది.

శుక్రవారంనాడు పసిఫిక్ సముద్రంలో దిగడానికి ముగ్గురు చోదకులు మాతృనౌకలోనికి రావలసి వుంది. భూమిపై దిగడానికి చంద్రశకటం పనికిరాదు. పసిఫిక్‌పై వాతావరణంలో చంద్రశకటాన్ని పేర్చివేస్తారు.

భూమికి తిరుగు ప్రయాణానికి ముందుగా గత రాత్రి అపోలో-13 చంద్రుని ఆవలి వైపును వెళ్ళినప్పుడు భూమితో రేడియో సంబంధాలు లేకుండా పోయాయి.

వ్యోమగాములు జేమ్స్ లోవెల్, ఫ్రెడ్ హైసే, జాన్ స్విజర్ట్‌లు చంద్రునివీక్షణవైపును వెళ్ళేముందుగా "ఇక్కడ మాకు అంతాబాగా కనిపిస్తున్నది" అని భూతల కేంద్రం నుండి తెలియజేయబడింది.

అపోలో నౌక నిట్రాతి చంద్రుని ఆవలి వైపును వెళ్ళక మునుపు భూమికి కనిపించింది. రేడియో సంబంధాలు ఏర్పడ్డాయి.

పసిఫిక్ సముద్రంలో కాకుండా మెక్సికో ఫాన్‌లో గనుక అపోలో 13 పడిపోయే పక్షంలో దానిని సేకరించడానికి సన్నాహంగా అమెరికా నౌకాదళనౌకలు నెట్రాతికి లోరెంకో మార్క్యూస్ రేవును చేరాయి

'చెడు క్షణాలు ముగిశాయి'

చెడు క్షణాలు ముగిశాయని అపోలో 13 ఫ్లైట్ డైరెక్టర్ గ్లీన్ నేడు చెప్పారు. పరిస్థితిపూర్తిగా అదుపులోవుంది అపోలో-13 నౌక భూమిచేరేంతవరకువిశ్రాంతిలేకుండా ప్రయత్నాలు చేస్తామన్నారు.

అంతరిక్ష నౌకలోని చోదకత్రయం ప్రపంచదృశ్యాన్ని అయన అభినందించారు

మాతృనౌకనుండి చంద్రశకటాన్ని వేరు చేయడం, నౌకలోపల తగినంత ఉష్ణోగ్రతను పరిక్షించడం అందులోనూ వున్న శక్తిని పొదుపుగా వాడుకోవడం ముఖ్యమైన ఇతర సమస్యలని అయనన్నారు. తగినంత ఉష్ణోగ్రతే వున్నదని అయనన్నారు.

(మిగతా 5 పేజీలో)

అంతరిక్ష యాత్రికుల జీవన్మరణ పోరాటం

కాన్‌బెర్రా, ఏప్రిల్ 15

అపోలో - 13 లోని యాత్రికుల పరిస్థితి నాసా అధికారులు ప్రకటించిన దానికన్నా చాలా సమాదరంగా వున్నదనీ వారు జీవన్మరణ పోరాటం సాగిస్తున్నారని ఆస్ట్రేలియా అంతరిక్ష కేంద్ర అధికారి ప్రకటించారు.

బనారస్ యూనివర్శిటీ పునఃప్రారంభం

వారణాసి, ఏప్రిల్ 15

మార్చి 15 నుండి నిరవధికంగా మూతపడిన బనారస్ హిందూ యూనివర్శిటీ క్లాసులు నేడు తిరిగి ప్రారంభమయ్యాయి

కొంతమంది విద్యార్థులు వైస్-చాన్సలర్‌ను ఘెరావ్‌చేసి హింస, దౌర్జన్య దర్యలకు దిగటంతో యూనివర్శిటీ మూసివేశారు.

ఈరోజు క్లాసులకు విద్యార్థులు మామూలుగానే హాజరయ్యారని యూనివర్శిటీ అధికారులు తెలియజేశారు. పోలీసులు నిన్నటాయం త్రం సుభాష్ సింగ్, భూనేశ్వర్‌సింగ్, వి. యం. ఖాన్ అనే విద్యార్థులను అరెస్టుచేశారు. బెయిల్ ఎప్పాట్లు ఏమీ చేయనందున వారు కస్టడీలోనే వుంచబడ్డారు.

హింస, దౌర్జన్యం, క్రమశిక్షణారాహిత్య దర్యలకు 15 మంది విద్యార్థులు దిగారని యూనివర్శిటీ అధికారులు గతంలో ఫిర్యాదు చేశారు. గతంలోనే 11 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. మరొక విద్యార్థి కొరకు పోలీసులు గాలిస్తున్నారు.

వైస్-చాన్సలర్ ఏర్పాటుచేసిన విచారణ కమిటీ నివేదికను పెండింగ్‌లో పెట్టి 15 మంది విద్యార్థులను యూనివర్శిటీ నుండి సస్పెండ్ చేశారు.

కిరోసిన్ డ్రమ్ము పేలి 5 గురి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 15

మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూర్ తాలూకా కొండారావుపల్లి గ్రామంలో ఒక కిరసనాయిల్ డ్రమ్ము పిప్పుంటుకొని పగిలిపోయింది. ప్రమాదంలో మొత్తం 5 గురు మరణించారు.

మంటలవల్ల సమీపంలో వున్న ఒక స్త్రీతో సహా 9 మందికి తీవ్రమయిన గాయాలు తగిలాయి. వీరిలో ఎక్కువ మంది పిల్లలు. వీరిలో నలుగురు గాయాలవల్ల అక్కడికక్కడే మరణించారు.

మిగతావారిని ఆసుపత్రికి చేర్చారు. అస్పత్రిలో ఒకస్త్రీ మరణించింది. గ్రామసందర్శనకి అధ్యక్షులు శ్రీ వి. వెంకట్‌రెడ్డి అస్పత్రికివెళ్ళి గాయపడినవారిని పరామర్శించారు. మిగతా ముగ్గురు పరిస్థితి కూడా ఆందోళనకరంగా వుంది.

బర్ద్వాన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఘర్షణ

ఒక వ్యక్తి మృతి

బర్ద్వాన్, (పశ్చిమ బెంగాల్) ఏప్రిల్ 15

బర్ద్వాన్ రైల్వే స్టేషన్ సమీపంలో నేటి వుదయం గాంగ్‌మెన్‌లకు రైల్వే భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణలలో ఒక గాంగ్‌మెన్ మరణించాడు. మరో 24 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురు మంది తుపాకి తూటాలవల్ల గాయపడ్డారు

రైల్వే భద్రతా దళాలు లాఠీచార్జి జరిపిన అనంతరం, అనేక రౌండ్లు పేల్చినట్లు తెలుస్తున్నది.

'సుర్మా' ఉపయోగం ప్రమాదకరం

బొంబాయి, ఏప్రిల్ 15

ఆరోగ్యానికి భంగకరమైన 'సుర్మా' ను ఉపయోగించవద్దని మహారాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటన హెచ్చరించింది.

'సుర్మా'లో కలిసివున్న లీడ్ సల్ఫైడు రక్తహీనతవంటి రోగాలకు కారణమౌతుందని వైద్యసలహాల నివేదికలు తెలియజేశాయని మహారాష్ట్ర ప్రభుత్వం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నది.

హిమాచల్ ప్రదేశ్‌లో ఎ. ఐ. సి. సి.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

అఖిలభారత కాంగ్రెసు ఎ. ఐ. సి. సి సమావేశం హిమాచల్ ప్రదేశ్‌లో వచ్చే మేనెల చివరివారంలోగానీ, జూన్ మొదటివారంలో గానీ జరగవచ్చు

సమావేశం తేదీ, స్థలం తదితర వివరాలను హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీతో సంప్రదించి ప్రకటిస్తారు.

మంత్రుల ప్రవర్తనా నియమావళి

కేరళ మంత్రివర్గం ఆమోదం

తిరువనంతపురం ఏప్రిల్ 15

కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా మంత్రుల ప్రవర్తనా నియమావళిని కేరళ మంత్రి వర్గం ఆమోదించిందని ముఖ్య మంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడు యిక్కడ పత్రికల వారితో అన్నారు.

ఈ నియమావళి ప్రకారం మంత్రులు పదవీ స్వీకారానికి ముందుగా తమ ఆస్తులను, మంత్రి పదవి స్వీకరించిన తదుపరి ప్రతీ సంవత్సరం తమ ఆస్తుల వివరాలను ప్రకటించవలసివుంటుందని అయన అన్నారు.

ప్రభుత్వంలో సంబంధంగల కంట్రాక్టులు తదితర లావాదేవీలకు సంబంధించిన వ్యాపారాన్ని మంత్రులు, వారి సన్నిహిత బంధువులు వదులుకోవలసి వుంటుందని అయన అన్నారు.

ఆర్డినెన్స్

ప్రభుత్వ శాఖలలోకి ఉద్యోగులను నియామకంచేసే పద్యతులను త్వరితగతిని అమలు పరచే నిమిత్తం, ఒక కొత్త ఆర్డినెన్సును జారీ చేయనున్నట్లు కేరళ ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి అన్నారు.

చట్టం ద్వారా ఆ పద్యతులను అమలులో పెట్టాలంటే చాలా కాలం అవుతుందని, ఆ కారణంగా ఆర్డినెన్సును జారీ చేయడం అవసరమవుతున్నదని ఆయన పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పన్నుల దర్యాప్తు కమిటీ చేసిన సిఫారసులను దృష్టిలో పెట్టనున్నది. కేరళ పన్నుల సవరణ ఆర్డినెన్సు - అనే మరొక ఆర్డినెన్సును కూడా కేరళ ప్రభుత్వం జారీ చేయబోతున్నదని శ్రీ అచ్యుతమీనన్ ప్రకటించారు.

పంజాబ్ మంత్రివర్గ విస్తరణ

చండీఘర్, ఏప్రిల్ 15

పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ ప్రకాష్ సింగ్ బాదల్ నేడు తన మంత్రివర్గంలోకి అయిదుగురు కాబినెట్ హోదా మంత్రులను, ఒక స్టేట్ మంత్రిని చేర్చుకున్నారు.

ఇంతవరకు పంజాబ్ మంత్రివర్గంలో ముగ్గురు మంత్రులు మాత్రమే ఉన్నారు.

పంజాబ్ మంత్రివర్గంలో ఈ క్రింది సభ్యులు కాబినెట్ హోదా మంత్రులుగా చేర్చుకోబడ్డారు. శ్రీయుతులు సోహన్‌సింగ్ బస్సు, సూరజ్‌సింగ్, డాక్టర్ దర్శన్‌సింగ్, మన్ మోహన్‌కలయా, రాజకిషన్, శ్రీలాల్ పురి స్టేట్ మంత్రిగా వ్యవహరిస్తారు.

శ్రీ లాల్ పురి మినహా, తక్కిన మంత్రులంతా గతంలో గ్యానీసింగ్ మంత్రివర్గంలోనూ మంత్రివర్గసభ్యులుగానే వున్నారు.

మంత్రులు నేటి సాయంత్రం 5 గంటలకు పదవీస్వీకారం చేస్తారు.

అతి త్వరలోనే తన మంత్రివర్గాన్ని ఇంకా విస్తరింపజేస్తామని ముఖ్యమంత్రి బాదల్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

మోతపడ్డ మిల్లు పని ప్రారంభం

తిరువనంతపురం, ఏప్రిల్ 15

గత 8 సంవత్సరాలనుండి మూతపడివున్న సీతారామ్ టెక్సటైల్ మిల్లును కేరళ ప్రభుత్వం తెరవనున్నది.

కొన్ని నిముషములలోపలే మిల్లు నడుపవలసిందిగా కేరళ ప్రభుత్వానికి మిల్లు సంరక్షకుని హోదాలో కేరళ హైకోర్టు అనుమతి యిచ్చింది.

ఈ మిల్లును నడపటానికి రు. 10 లక్షలు అవసరమౌతాయని ముఖ్య మంత్రి శ్రీ అచ్యుతమీనన్ తెలియజేశారు.

శేషన్‌పై అవినీతి ఆరోపణలు

తిరువనంతపురం, ఏప్రిల్ 15

కేరళ మాజీ ఆర్థికమంత్రి శ్రీ యన్. కె శేషన్ అవినీతి పద్యతులు అవలంబించారని తెలియజేస్తూ, ప్రభుత్వానికి పిటిషన్ వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ నేడిక్కడ తెలియజేశారు

ఆరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలు పరిశీలనకు ద్యర్యాప్తు జరిపించాలని ఆ పిటిషన్‌లో డిమాండ్ చేశారు,

తన ఆరోపణలను బలపరుస్తూ పిటిషనర్ శ్రీ గోపాలకృష్ణ పాణికార్ అనేకపిటిషన్లు కూడా ఫైల్ చేశారని మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ మీనన్ అన్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం చేయలేదని పేర్కొన్నారు.

తూర్పు పాక్‌లో తీవ్రమైన తుపాన్

50 మంది మృతి

ఢాకా, ఏప్రిల్ 15

ఇక్కడికి 70 కి.మీ మీద్ద దూరంలోనున్న రెండు జిల్లాలలో సోమవారం రాత్రి సంభవించిన తీవ్రమైన తుపాను ఫలితంగా 50 మంది మరణించారు.

అనేక వందల మంది గాయపడ్డారని తెలుస్తున్నది 37 మంది మాత్రమే మరణించారని అధికారులు తెలియజేశారు.

కొన్ని గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంటలకు, పశువులకు తీవ్రమైన నష్టం సంభవించింది.

అలీన దేశాల సన్నాహక సమావేశంలో

పరిశీలకులుగా దక్షిణవియత్నాం విప్లవ ప్రభుత్వ ప్రతినిధులు

డార్-ఎ-సలాం, ఏప్రిల్ 15

అలీన దేశాల సన్నాహక సమావేశంలో దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వ ప్రతినిధులు పరిశీలకులుగా పాల్గొనేందుకు అనుమతించటానికి ఆసియా ప్రతినిధులు అంగీకరించారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ బొరవతో విన్నరాత్రి ఏర్పాటయిన సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరిందని తెలుస్తున్నది. దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వ ప్రతినిధ్యం సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు శ్రీ దినేష్‌సింగ్ విన్నరాత్రి సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

సన్నాహక సమావేశంలో దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వ సమస్యపై ఆసియా ప్రతినిధులు విన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. విప్లవ ప్రభుత్వం పరిశీలకునిగా పాల్గొనేందుకు అనుమతియ్యాలని భారత, అఫ్ఘనిస్తానీలు కోరారు. ఎటువంటి రూపంలో కూడ విప్లవప్రభుత్వానికి ప్రాతినిధ్యం యిచ్చేందుకు మలేషియా, సింహళం ప్రతినిధులు వ్యతిరేకించారు.

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వానికి పూర్తి సభ్యుత్వస్థానం యివ్వాలని యుగోస్లావియా, అల్జీరియా, కాంగో, (బెజినిల్లి) ఈజిప్టు, సూడాన్, మారిటేనియా, దక్షిణ యెమెన్, గినియా, ఇరాన్, హంగేరియా కోరాయి

ఆసియా ప్రతినిధులలో చివరిన ఏకాభిప్రాయం, విప్లవ ప్రభుత్వానికి పూర్తి సభ్యత్వం యివ్వాలని వత్తిడి చేస్తున్న దేశాలన్నీ పరిశీలకులు కలుగచేస్తుందని యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. పరిశీలకులస్థానం యిచ్చేందుకు యీదేశాలు అంగీకరించవచ్చని భావిస్తున్నారు.

శిఖరాగ్ర సమావేశస్థలం

శిఖరాగ్ర సమావేశ స్థలం నిర్ణయించడంలో ఆసియా దేశాలు గణనీయమైన పాత్రను వహించగలవని భావిస్తున్నాయి. ఏకాభిప్రాయాన్ని తీసుకువచ్చడంలో ఆసియా దేశాలు ప్రముఖ పాత్రను వహిస్తాయని ఆశిస్తున్నారు.

లూసాకా, అల్జీర్స్‌లలో ఎక్కడ సమావేశం జరపాలన్నదే యింకా సమస్యగా మిగిలివున్నది.

వెంకట్రామారెడ్డి నగర మేజిస్ట్రేట్ వద్ద హాజరు

దొంగసారా కేసు సందర్భంగా

హైదరాబాద్, ఏప్రిల్ 14

గత ఆదివారంనాడు మేడ్చల్‌లో దొంగసారాను స్వాధీనం చేసుకొన్న సందర్భంగా పోలీసులే గాయపడుతున్న తెలంగాణా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. వెంకట్రామారెడ్డి (శాసనమండలి సభ్యుడు) నేడు నగర చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు వద్ద హాజరై, బెయిల్ పై విడుదలయ్యారు.

ఈ కేసు సందర్భంగా శ్రీ వెంకట్రామారెడ్డి మామలోసహా 5 గురిని అరెస్టుచేశారు.

గన్‌పార్క్, క్లాక్‌టవర్ యాజమాన్య సమస్య

హైదరాబాద్, ఏప్రిల్ 15

హైదరాబాద్‌లోని గన్‌పార్కు, నికిందరాబాద్‌లోని క్లాక్‌టవర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందినవంటూ చేసిన తీర్మానంపై ప్రభుత్వం యింకా మౌనంగా వున్నందున భవిష్యత్తులో ఎటువంటి చర్యలు తీసుకోవాలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయిస్తుందని మేయర్ శ్రీ యన్. లక్ష్మీనారాయణ నేడిక్కడ తెలియజేశారు. తమకు చెందిన రెండు పార్కులలో "తెలంగాణా మృతవీరుల" విగ్రహాలను నిర్మించేందుకు కార్పొరేషన్‌కు పూర్తి వీల్పు వున్నదని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం చేసింది.

ప్రభుత్వానికి చెందిన గన్‌పార్కు, క్లాక్‌టవర్‌వద్ద స్మారకస్తూపాన్ని నిర్మాణాన్ని చేపట్టుచేస్తూ ప్రభుత్వం కార్పొరేషన్‌కు ఒక సంజాయిషీ నోటీసు యివ్వలేదని నేడొక ప్రకటనచేస్తూ శ్రీ లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఇందుకుసమాధానం యిచ్చేందుకు సంజాయిషీ నోటీసులో 30 రోజుల గడువు యిచ్చారు.

రెండు స్థలాలూకార్పొరేషన్‌కుచెందినవని పేర్కొంటూ ప్రభుత్వానికి ఫిబ్రవరి 20 న తేదీన సమావాన మివ్వనందుకే, స్మారక స్థూపాల ఏర్పాటుపై ప్రభుత్వం తన అభిప్రాయాలను తెలియజేసుకోవలసి శ్రీ లక్ష్మీనారాయణ అన్నారు

మూడు రోజుల్లోగా రెండు పార్కులను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలియజేస్తూ హైదరాబాద్ పోలీసు కమిషనర్ ఫిబ్రవరి చివరివారంలో ఒక ప్రకటన చేశారు. ఇప్పటికీకూడా రెండుపార్కులవద్ద పోలీసు అవుట్‌పోస్టు వున్నదని, ఈ విషయమై తదుపరి ప్రకటన ఏదీ చేయలేదని మేయర్ అన్నారు. పార్కులను పోలీసులు చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్నారని ఆయన పేర్కొన్నారు.

ట్రాక్టర్లను తిరిగి అమ్మటంపై నిషేధం

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 15

కొనుగోలుచేసిన రెండు సంవత్సరాలలోనే ట్రాక్టర్లను తిరిగి అమ్మివేయటాన్ని నిషేధించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

ట్రాక్టర్లను తిరిగి అమ్మివేయటాన్ని నిషేధించేందుకు అవసరమయిన అధికారాన్ని ట్రాక్టర్ల (ఎంపిటి, అమ్మకం) కంట్రోలు ఆర్డర్‌ద్వారా ప్రభుత్వం తీసుకుంటుంది.

ఈ ఆర్డరును 10 రోజులలో ప్రకటించవచ్చునని భావిస్తున్నారు.

కార్లు, స్కూటర్లు కంట్రోలు ఆర్డర్ మాదిరిగానే దాదాపు ఈ ఆర్డర్ కూడా వుంటుంది.

ప్రభుత్వ ఆర్డరు ప్రకారం కొనుగోలుదార్లు కొనుగోలు డబ్బులో కొంతలాభాన్ని బోర్డులఆసుకూడి పాజిట్ చేయవలసి వుంటుంది.

సీక్రెట్ ఏజెంట్ 007 గోదారొలంగ్ వస్తున్నాడు!
ఏప్రిల్ 17 న్యూట్రోనో విడుదల!
విజయవాడ...అలంకార్ గుంటూరు...విజయా
రాజమండ్రి...నాగదేవి
సంగీతదర్శకుడు సి.అర్జునా
దర్శకత్వం
ఉత్తమకుమార్
హీరోలు: హేమంత్, అజిత్
సంగీతం: జి.పి.సినయ్యర్ ఈ వైరైటీ ఎంటర్‌టైనర్
NAVDANG

విశాలాంధ్ర

1970 ఏప్రిల్ 16 గురువారం

కనువిప్పు

ఎన్నికలలో దళిత వర్గాల మీద పై వర్గాల జబర్దస్తీ, డబ్బు సంచుల ప్రభావం గూర్చి ఎన్నికల కమిషన్ నివేదిక చిత్తశుద్ధిగల ప్రజాస్వామికవాదులందరికీ కనువిప్పు.

కులతత్వం 1968-69 మధ్యంతర ఎన్నికల్లో విశ్వరూపం ధరించిందని కమిషన్ నివేదిక సారాంశం. ఒక్క మధ్యంతర ఎన్నికల మాటే ఏమిటి? పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థగా చెలామణి అవుతున్న వర్తమాన రాజకీయ వ్యవస్థలో పంచాయతీ బోర్డు, కో-ఆపరేటివు సొసైటీ మొదలు పార్లమెంటు వరకూ ఈ జాడ్యం వేళ్లూని వుంది. విద్యార్థి యూనియన్ ఎన్నికల్లో సైతం ఈ ధోరణి వ్యక్తం అవుతున్నదంటే దీని ప్రమాదం గురించి వేరే హెచ్చరించ నక్కరలేదు.

అభ్యర్థుల్ని నియమించేటప్పుడే కులతత్వ ప్రాతిపదికపై నియోజక వర్గ ఓటర్లను వర్గీకరించి చూచుకునే హీనస్థాయికి కొన్ని రాజకీయ పార్టీలు దిగజారాయి.

మంత్రి పదవులు మొదలు చిన్న చిన్న ఉద్యోగాలు, చివరకు విద్యాలయాల్లో సీట్లు కేటాయింపుల వరకు కులతత్వ ప్రాతిపదిక మీదే మన లౌకిక ప్రజా స్వామ్య వ్యవస్థలో జరుగుతున్నాయి.

సామాజిక పరిణామంలో ఉత్పత్తి సంబంధాల ఫలితంగా ఒకానొక దశలో ఆవిర్భవించిన కులవ్యవస్థ నిర్మూలనకు కృషి చేయటం అభివృద్ధి కాముల కర్తవ్యం. మారిన ఉత్పత్తి సంబంధాలు, సామాజిక విలువల దృష్ట్యా వర్ణ వ్యవస్థ ఏ విధంగా పనికిరాదో తెలియజేస్తూ, నిరంతర ప్రచారంద్వారా జన సామాన్యాన్ని చైతన్యవంతుల్ని చేసి, కులతత్వ తిమిరాన్ని పారదోల వచ్చు.

ఇటీవలి రాజ్యసభ ఎన్నికల ఫలితాలు డబ్బు సంచుల ప్రభావానికి తిరుగులేని రుజువు. మహారాష్ట్ర శాసనసభ నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ బాబూభాయి చినాయ్ కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి గెలుపొందారంటే గుత్త వర్గాల మద్దతు, డబ్బు సంచులే అందుకు కారణం.

ప్రైవేటు ఆస్తిహక్కు వున్నంత కాలం ధనాఢ్య వర్గాలు తమ ధన బలంతో ఓటర్లను లొంగదీస్తూనే వుంటాయన్న సత్యాన్ని ఎన్నికల కమిషన్ గుర్తించటం ముదావహం. ప్రైవేటు ఆస్తిహక్కు పేరుతో, గుత్త వర్గాలవద్ద పోగుపడుతున్న సంపద పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్నే ప్రహసనంగా మార్చి వేస్తున్నది.

ఆర్థిక ప్రజాస్వామ్యం లేనిదే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనజాలదు. అందుకు గుత్తవర్గాలపై అదుపు తప్పనిసరి.

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ సంస్కరణలు అమలు జరిపి వ్యవసాయ కార్మికులు, నిరుపేద రైతాంగం, ఇతర దళిత వర్గాలు తమ కాళ్ళ మీద తాము నిలబడే శక్తిని వారికి సమకూర్చకపోతే, ఉన్నత వర్గాల ఒత్తిడికి తట్టుకొని వారు స్వేచ్ఛగా ఓటు చేయగల్గటం అసంభవం.

కీలకాయుధాలపై సహేతుక ఒప్పందం

సోవియట్ హర్షిస్తుందని బ్రెజ్నెవ్ ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 14

కీలకాయుధాల పోటీని ఆపు చేయడానికి అమెరికాతో సహేతుకమైన ఒప్పందానికి రావడాన్ని సోవియట్ హర్షిస్తుందని, అయితే తనకంటె ఏదేశము సైనిక ఆధిక్యతను సాధించడాన్ని అనుమతించబోదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిద్ బ్రెజ్నేవ్ నేడు చెప్పారు.

అమెరికా - సోవియట్ యూనియన్‌ల మధ్య కీలకాయుధాల పరిమితి విషయమై రెండవ దఫా చర్చలు మరో రెండురోజులకు ప్రారంభంకాబోతుండగా పార్టీ మహాసభలో బ్రెజ్నేవ్ పై విధంగా అన్నారు. ఈ విదేశాంగ విధాన ప్రసంగాన్ని 'టాస్' ప్రకటించింది.

"ఈ విషయంలో సహేతుకమైన ఒప్పందాన్ని సోవియట్ హర్షిస్తుంది...

"ఏ దురాక్రమణదారునైనా విజయవంతం కానివి, విశ్వసనీయమైనదానైన కీలకశక్తులను మనం నిర్మిస్తాం. సోవియట్ యూనియన్ పై సైనిక ఆధిక్యతను సాధించడానికి ఎవరైనా ఎటువంటి ప్రయత్నాలు చేసినా మన రక్షణను హామీగా తగినంతగా సైనిక బలం పెంచుకోవడం ద్వారా తగు సమాధానమిస్తాం...

"మనం మరో విధంగా వ్యవహరించ జాలం" అని బ్రెజ్నేవ్ స్పష్టీకరించారు.

కీలకాయుధాల పోటీని నిరోధించాలని ఒక ఆవగాహనకు రావడానికి అమెరికా ప్రత్యేకించి చర్చలు జరుపుతున్నా, యీ విషయాన్ని మనం స్పష్టంచేయవలసి వుందని ఆయన చెప్పారు. ఏ విధంగానైనా సరే తన ఆయుధ ఉత్పత్తిని పెంచుకోవాలని సోవియట్ కృషి చేస్తున్నదని అమెరికా వర్గాలు ఆరోపణలు చేస్తున్నాయని బ్రెజ్నేవ్ చెప్పారు.

యుద్ధ సన్నాహాలకుగాను మరింతగా ఆమోదం పొందడానికి ప్రజలను బెదిరించడానికి ప్రయత్నించడం యుద్ధోన్మాదుల వాతావరణ విధానమేనని బ్రెజ్నేవ్ తెలిపారు.

చైనా వైఖరిపై విమర్శ

చైనా-సోవియట్ సరిహద్దు చర్చలపై ఒక ఒప్పందానికి రావడానికి చైనా అవరోధాలు కలిగిస్తున్నదని బ్రెజ్నేవ్ విమర్శించారు.

చైనాలో వున్న సైద్ధాంతిక విభేదాలను, ఇరుదేశాలమధ్య సంబంధాలలోని మార్పు తుండా దూరటానికి సోవియట్ కృషిచేస్తుం దన్నారు.

ఇరుగుపొరుగు దేశాలమధ్య శత్రుత్వం రాకుండా, సత్సంబంధాలు ఏర్పడే ప్రాతిపదికపై సోవియట్-చైనా సరిహద్దు ఒడంబడిక జరగడం అవసరమని భావిస్తున్నామన్నారు.

అయితే, ఈ విషయమైన ఒప్పందం సఫలమవడానికి చైనా కృతనిశ్చయంగా కల్పిస్తున్న చిక్కులను చూడవలసిన పుండడాలనని బ్రెజ్నేవ్ చెప్పారు

నిక్సన్ వియత్నాం విధానం

వియత్నాంయుద్ధాన్ని. వియత్నాం ప్రజల మధ్యనే జరిగేటట్టు మార్చాలన్న అమెరికా అధ్యక్షుడు నిక్సన్ విధానాన్ని బ్రెజ్నేవ్ తీవ్రంగా ఖండించారు. ఇది వియత్నాం జాతీయుల మధ్య భ్రాతృహత్యా పోరాటంగా మార్చడం తప్ప వేరుకాదని విమర్శించారు.

దూరాక్రమణదారుల పరిస్థితి నైతికంగానే గాక రాజకీయంగా, వైతికంగా చూచా పతన మౌతున్నదని అన్నారు.

"తమ జాతీయ అభీష్టాలను త్వరలో నెరవేర్చుకోవాలని కాంక్షించే వియత్నాం ప్రజల పక్షాన్ని సోవియట్ యూనియన్ నిలుస్తుంది" అని స్పష్టీకరించారు.

పశ్చిమదేశాల సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ, అక్రమిత అరబ్ భూభాగాలనుండి ఇజ్రాయిల్ వైదొలగాలని బ్రెజ్నేవ్ చెప్పారు

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వ గుర్తింపుకై డిమాండ్

దార్-ఎ-సలాం, ఏప్రిల్ 14

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించాలని, ఆ ప్రభుత్వ ప్రతినిధి వర్గాన్ని పూర్తి సభ్యత్వం కలిగిన దేశంగా సమావేశంలోకి అనుమతించాలని యిక్కడజరుగుతున్న అలీనదేశాల సన్నాహక సంఘ సమావేశంలో బర్కినా ఫాసో, యుగోస్లావియాలు గట్టిగా వాదించాయి.

శీఘ్రగతి సభలు మొదలుగా జరుగుతున్న యీ సన్నాహక సమావేశానికి అతిథ్యం యిస్తున్న టాంజానియా పై ప్రతిపాదనను ఆమోదించాలని వ్యక్తం చేసింది.

అలీనదేశాల శీఘ్రగతి సభలలోనికి దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని అనుమతించాలన్న ప్రతిపాదనకూడా పరిశీలించబడుతున్నది.

వియత్నాంకు సంబంధించిన అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షురాలుగా భారతదేశం ఉన్న ప్రత్యేక కారణంగా, ఈ సమస్యపై ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయదలచిందని భారత విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ తెలిపారు.

అంతమాత్రాన వియత్నాం ప్రజల స్వతంత్ర పోరాటంపట్ల ఇతరులకన్నా భారతకు తక్కువ గౌరవం ఉన్నదని అర్థంకాదు అని ఆయన చెప్పారు.

విదేశీ జోక్యం లేకుండా వియత్నాం ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనే క్రమంలో సహకరించడానికి భారత్ అన్ని ప్రయత్నాలను చేసింది అని ఆయన పేర్కొన్నారు.

పాలస్తీనా విముక్తి ఉద్యమం ప్రతినిధి వర్గాన్ని ఈ సమావేశంలోకి అనుమతించాలన్న అభ్యర్థన అరబ్ రిపబ్లిక్ కొరకు న్న ది. ఒకవేళ ఆ ప్రతినిధివర్గాన్ని అనుమతించేట్లయితే సమావేశంలో హాజరు నేందుకు పాలస్తీనా విముక్తి ఉద్యమసంస్థను చెందిన ఇదు ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారు.

పరిశీలకునిగా అనుమతించేందుకు భారత్ సుముఖత

నిరసిక్షణ వియత్నాం విప్లవ ప్రభుత్వ ప్రతి వర్గాన్ని అలీనదేశాల సన్నాహక సంఘ సమావేశంలోకి పరిశీలకునిగా అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనకు భారత్ నేడు సుముఖతను వ్యక్తంచేసింది.

ఈ ప్రతిపాదనను మొదట టాంజానియా చేయగా తరువాత ఆల్జీరియా బలపరిచింది.

ఆ ప్రతినిధి వర్గాన్ని పూర్తి సభ్యదేశంగా అనుమతించాలని గట్టిగా వాదించిన దేశాలలో అల్జీరియా, కాంగో (బ్రెజావిల్లీ), సూడాన్, యారిటానియా, గినీ, దక్షిణ ఎమెన్, యుగోస్లావియా, ఇరాక్, మాలీ, ఈజిప్టు ఉన్నాయి.

ఈ ప్రతిపాదనను సింహళం, మలేషియాలు వ్యతిరేకించాయి.

జాంబియా రాజధానిలో శీఘ్ర రాగ సభ

ఈ యేడాది చివరలో అలీన దేశాల శీఘ్ర రాగ సభను జాంబియా రాజధాని లూసాకాలో జరపడానికి అలీనదేశాల ప్రతినిధివర్గాల నాయకులు ఎక్కువమంది అభిప్రాయ పడుతున్నట్లు తెలియవచ్చింది

అలీనరాజ్యాల శిబిరంలోనికి పాక్ ప్రవేశం సమస్య

జోర్డాన్ యత్నాలు అదిలోనే భగ్నం

దార్-ఎ-సలాం, ఏప్రిల్ 14

అలీన రాజ్యాల బృందంలో పాకిస్తాన్‌కు సభ్యత్వం కల్పించే విషయాన్ని ఇక్కడ జరుగుతున్న అలీనరాజ్యాల సన్నాహక సమావేశంలో చర్చకు తీసుకరావటానికి జోర్డాన్ చేసిన పరోక్ష ప్రయత్నాలు ముగ్గలోనే త్రుంచివేయబడ్డాయి.

గతంలో జరిగిన రెండు అలీన రాజ్యాల శీఘ్రగతి సభలు గుర్తించిన అలీన రాజ్యాల నిర్వచనాన్ని మార్చే అధికారం సన్నాహక సమావేశానికి లేదని, టాంజానియా ద్వితీయ ఉపాధ్యక్షులు, సన్నాహక సమావేశం ఛైర్మన్ రషీద్ కవావా స్పష్టం చేశారు.

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి, వివిధ విముక్తి పుష్యమాలయ పాతినిధ్యంకల్పించే విషయంకోసం ఇతర రాజ్యాలకు సభ్యత్వాన్ని కల్పించే విషయాన్ని కూడా సమావేశం పరిశీలించవచ్చు నని జోర్డాన్ ప్రతిపాదించింది. ఈ సందర్భంలో భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. యన్. కౌల్ జోక్యం చేసుకుంటూ గతంలో జరిగిన రెండు అలీన రాజ్యాల శీఘ్రగతి సభలు ఆమోదించిన అలీన రాజ్యాల నిర్వచనం ప్రాతిపదికపై, ఇతర రాజ్యాలను అలీనరాజ్యాల బృందంలో చేర్చకోవాలన్నది ఈ ప్రతిపాదన ఉద్దేశమైతే అందుకు భారత దేశానికి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కాని అలీన రాజ్యాల నిర్వచనాన్ని మార్చే అధికారం ఈ సమావేశానికి లేదన్న విషయాన్ని స్పష్టపరచ దలచానని అన్నారు.

ప్రస్తుతమున్న అలీన రాజ్యాల నిర్వచనం ప్రాతిపదికపై కొత్త దేశాలను చేర్చుకొనే విషయాన్ని సన్నాహక సమావేశం పరిశీలించవచ్చునని సమావేశం ఛైర్మన్ తెలియచేశారు.

అలీనరాజ్యాల నిర్వచనాన్ని యథాతథంగా కొనసాగించాలన్న భారత్ పెట్టిన సమావేశం ఛైర్మన్ యిచ్చిన రూలింగ్ బలపడుతున్నది.

సైనిక కూటాలతో సంబంధంగల రాజ్యాలను అలీనరాజ్యాల బృందంలో స్థానంలేదని ఛైర్మన్ తెలియజేశారు.

ప్రస్తుత మున్న నిర్వచనం ప్రాతిపదికపై యితర రాజ్యాలను అలీన రాజ్యాల బృందంలో చేర్చుకొనే సమస్యను పరిశీలించాలన్న విషయాన్ని ఎజెండాలో చేర్చటానికి సమావేశం ఆమోదించింది.

10 అంశాలు గల ఎజెండాను సమావేశం ఆమోదించింది. వీటిలో రాజకీయ, ఆర్థిక సమస్యలు అంశాలు ప్రధానమైనవని, వివిధ అంశాలను అధ్యయనం చేసేందుకు సమావేశంలోనుండి కమిషన్‌లను నియమించింది.

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని చేర్చుకొనే విషయంపై సమావేశంలో భేదాభిప్రాయాలు పొడచూపాయి. దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి పూర్తి సభ్యత్వాన్ని యివ్వాలని ప్రగతిశీల వర్గాలు కోరాయి.

కాంబోడియాలో విదేశీ పత్రికలపై నిషేధం

నాంఫెన్, ఏప్రిల్ 15

కాంబోడియాలో విదేశీ వార్తా పత్రికల అమ్మకాన్ని నిషేధిస్తూ నూతన ప్రభుత్వం పుత్తడుపులు జారీచేసింది. అధికార సమూహాల నిర్ణయాలను పురస్కరించుకొని దీన్ని స్వీకరించింది.

ఈఆంక్షలమూలంగాయిక్కడగల వ్యతిరేకతల పని పరిస్థితులు చాలా గడ్డుగా తయారయ్యాయి. అందులేక వార్తలను తెలుసుకోనేందుకు వారు విదేశీ రాయబార కార్యాలయాలను పిలుస్తున్నారు.

నాంఫెన్ లోని రెండు ఫ్రెంచి భాషా పత్రికలు అధికార ప్రకటనలను పూర్తిగా ప్రచురిస్తున్నాయి. విదేశీ వార్తలను కొన్ని దిన పత్రికలు ప్రచురిస్తున్నాయి.

పోరాటం వార్తలను 48 గంటల ఆలస్యంగా అధికార సమితంగా ప్రకటిస్తున్నాయి. వారం రోజుల క్రితం 100 మంది విద్యార్థులను మూకమ్మడిగా హత్య గావించిన ఉదంతం ఇప్పుడిప్పుడే కొంతమంది ప్రజలకు తెలిసింది.

సిహనోక్‌ను పదవీచ్యుతుని చేసిన అనంతరం ఏర్పడ్డ ప్రభుత్వం అధికార వార్తాసంస్థ అయిన కొత్త ప్రెస్‌ను నియమించింది.

సమాచార మంత్రిత్వశాఖలోని ఉన్నత పుద్యోగులను కొత్తవారిని నియమించింది. వాపులో బోధిస్తు కమ్యూనిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిని ఏప్రిల్ నాలుగున సమాచారమంత్రిగా చేసింది.

కాంబోడియా సంక్షోభాన్ని గురించిన వార్తలను పేరకొస్తున్న 100 మంది అంతర్జాతీయ పత్రికా విలేకరులు నంపే వార్తలను సైనికులు పరిశీలిస్తున్నారు. అందులో అనేక గంటల ఆలస్యంగా వార్తలను పంపటం జరుగుతున్నది.

పబ్లిక్ పరీక్షల వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 14

ఆంధ్ర ప్రాంతంలో ఏప్రిల్ 16 వ తేదీన ప్రారంభం కావలసిన యస్. యస్. యల్. సి., యస్. యస్. సి., మల్టీపర్పస్ హాయ్యర్ సెకండరీ పరీక్షలను వారం రోజులపాటు వాయిదా వేస్తూ నేటి రాత్రి యిక్కడ ప్రకటించారు.

కొన్ని పరీక్ష కేంద్రాలకు, పరీక్షకు సంబంధించిన సాధన సామగ్రి అందని కారణంగా పరీక్షల వాయిదా తప్పని సరైందని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఏప్రిల్ 23 వ తేదీనుంచి పరీక్షలు ప్రారంభమవుతాయి.

పరీక్షల కార్యక్రమంలో సర్దుబాటుగా ఎలాంటి మార్పు ఉండదు.

గోదావరిలో లక్షమంది స్నానాలు

భద్రాచలం, ఏప్రిల్ 15

శ్రీరామనవమి సందర్భంగా గోదావరి నదిలో లక్షమందికి పైగా యాత్రికులు పవిత్ర స్నానాలు చేశారు.

శ్రీరామ కల్యాణమహోత్సవాన్ని పురస్కరించుకు వారిలో రాష్ట్ర హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు, దేవాదాయ ధర్మాదాయాల కమిషనర్, దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ మొదలగువారున్నారు.

పథక్ కారుపై రాళ్ళు

సేలం, ఏప్రిల్ 15

ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. పథక్ గారుపై ఈరోజు ఒకవ్యక్తి రాయివిసిరాడు.

మెట్టూరువద్దనున్న మద్రాసు అల్యూమినియం కంపెనీకి అనుగు కుటుంబ సమేతంగా కారులో వెళ్తుండగా ఫ్యాక్టరీగేటు దగ్గర ఒక వ్యక్తి కారుపై రాయివిసిరాడు. దెబ్బలేవీ తగలలేదు. ఆ వ్యక్తి మాజీ కార్మికుడని తెలుస్తోంది. అతణ్ణి పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

మంత్రి భానూప్రకాష్‌సింగ్ రాజీనామాకై డిమాండ్

కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

రాజస్థాన్ రాష్ట్రపు వ్యతిరేకిస్తూ మంత్రి వర్గ సభ్యులు ఒకవేళ ప్రారంభించిన ప్రచార ఉద్యమం చివరిదాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గం సమావేశంలో చర్చకు వచ్చింది.

ప్రస్తుతం మాజీ రాజులు సాగిస్తున్న సంతకాల సేకరణ ఉద్యమాన్ని శ్రీ యస్. ఆర్. తిన్కర్, మహిళా అధ్యక్షురాలు, సభ్యులు ప్రస్తావిస్తూ, ఒక డిప్యూటీ మంత్రికి అటువంటి ఉద్యమాలతో సంబంధం కలిగివుండటం సరైంది కాదని అన్నారు. పార్టీ ప్రతిష్టను, దక్కకును అటువంటి కార్యక్రమాలు దెబ్బతీస్తాయి. కాబట్టి వాటిని విరమించాలని అన్నారు.

డిప్యూటీ మంత్రి శ్రీ భానుప్రకాష్‌సింగ్ ప్రభుత్వ నిర్ణయంతో అంగీకరించనట్లయితే రాజీనామా చేయాలని యంగర్స్ నాయకుడు శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ, రాజస్థాన్ రద్దును ప్రభుత్వం కట్టుబడి వుంటుందని అన్నారు. ఏమయినా డిప్యూటీమంత్రి భానూ మాట్లాడాలనీ, ఆయనకు ఈసమస్యపై స్వంత అభిప్రాయాలు వున్నాయని శ్రీమతి గాంధీ అన్నారు.

ప్రచారంలో డిప్యూటీ మంత్రికున్న సంబంధాన్ని మరికొంతమంది సభ్యులు విమర్శించడంతో "వ్యక్తిగత అభిప్రాయాలను మన విధానాలను ప్రభావితం చేస్తాయని భావిస్తున్నారా" అని ప్రధానమంత్రి అన్నారు.

న్యాయ, ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చే విషయం కూడా చర్చకు వచ్చినప్పుడు సభ్యులు వారి అభిప్రాయాన్ని ప్రకటించలేదు. అందువలన ఈ సమస్యను పర్చే సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు.

ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధి విధానంపై తిరిగి జరిగిన చర్చలో పాల్గొంటూ విమర్శించబడిన ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం యివ్వాలని సభ్యులు సూచించారు.

గుత్త పెట్టుబడుల నిరోధక చట్టంక్రింద ఏర్పాటయ్యే విచారణ కమిషన్ పర్చే జాబితాలో అనుబంధాలకు చట్టంలో సవరణ తీసుకురావాలని పారిశ్రామిక కార్యదర్శి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తెలియచేశారు. చిన్నతరహా, అతిచిన్న పరిశ్రమలపై విచారణ జరిపేందుకు ఎస్సారెస్సీ కమిషన్ పని చేస్తున్నదని శ్రీ అహ్మద్ అన్నారు.

ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని శ్రీ కృష్ణకాంత్, పి. పి. తివారీ, శ్రీ కాత్రికేయ విమర్శించారు. ప్రాంతీయ అసమానతలు ఉద్యోగ్ విధానంవలన పెరిగిపోయాయని వారన్నారు.

ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

రాజస్థాన్ రద్దుగావించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితులలో చూచ్చగానించ లేదని ప్రధాని శ్రీమతి గాంధీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పోరు యిచ్చారు.

ప్రభుత్వం అందుకు అంగీకారాన్ని ప్రకటించిందని, ఆ మార్గంలోనే ప్రయత్నిస్తోందని ఆమె అన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై పత్రికలలో ఎక్కువ గరబను కొందరు పార్లమెంటు సభ్యులు రాజీనామా చేయాలని యంగర్స్ నాయకుడు శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ, రాజస్థాన్ రద్దును ప్రభుత్వం కట్టుబడి వుంటుందని అన్నారు. ఏమయినా డిప్యూటీమంత్రి భానూ మాట్లాడాలనీ, ఆయనకు ఈసమస్యపై స్వంత అభిప్రాయాలు వున్నాయని శ్రీమతి గాంధీ అన్నారు.

ప్రచారంలో డిప్యూటీ మంత్రికున్న సంబంధాన్ని మరికొంతమంది సభ్యులు విమర్శించడంతో "వ్యక్తిగత అభిప్రాయాలను మన విధానాలను ప్రభావితం చేస్తాయని భావిస్తున్నారా" అని ప్రధానమంత్రి అన్నారు.

న్యాయ, ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చే విషయం కూడా చర్చకు వచ్చినప్పుడు సభ్యులు వారి అభిప్రాయాన్ని ప్రకటించలేదు. అందువలన ఈ సమస్యను పర్చే సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు.

ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధి విధానంపై తిరిగి జరిగిన చర్చలో పాల్గొంటూ విమర్శించబడిన ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం యివ్వాలని సభ్యులు సూచించారు.

గుత్త పెట్టుబడుల నిరోధక చట్టంక్రింద ఏర్పాటయ్యే విచారణ కమిషన్ పర్చే జాబితాలో అనుబంధాలకు చట్టంలో సవరణ తీసుకురావాలని, ముఖ్యంగా పార్టీ నాయకుల్లో విరాళ వచ్చినట్లే చుట్టూ పని చేయుండాలని సమావేశ అభిప్రాయపడింది.

విపక్షనాయకుల సంప్రదింపులలో పున్న కొన్ని సి. సి. సి. ల నాయకులుగల రాష్ట్ర వ్యవహారాలపట్ల కొందరు సభ్యులు తమ విచారాన్ని వెలిబుచ్చారని తెలుస్తోంది. ఈ సందర్భంలో రాజ్యసభ ఎన్నికల ఫలితాల వల్ల కొన్ని రాష్ట్ర పార్టీల్లో బర్యతలేదని వెల్లడయిందని కొందరు సభ్యులన్నారని తెలుస్తుంది.

సమావేశానంతరం శ్రీ జగజీవన్‌రామ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాజ్యసభ ఎన్నికల ఫలితాలపై కేంద్ర పార్లమెంటరీ బోర్డు నివేదిక వర్కింగ్ కమిటీకివ్వబడిందన్నారు.

ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించిన వారిపై చర్య తీసుకునే సమస్యను సమావేశం పరిశీలించిందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, 'దర్యాప్తు నిర్ణయించేది పార్లమెంటరీ బోర్డు నవి' అని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాలను సమీక్షించిన పార్లమెంటరీబోర్డు, త్వరలో ఈ చర్య తీసుకునే సమస్య పరిశీలించ వచ్చునని, ఈ విషయంలో వర్కింగ్ కమిటీ వారికేమీ హామీలేదని అన్నారు.

వర్కింగ్‌కమిటీ వివిధ రాష్ట్రాల రాజకీయ పరిస్థితిని, ముఖ్యంగా పి. సి. సి. ల లో విభేదాలున్నాగాని రాష్ట్రపరిస్థితులనుసమీక్షించింది.

కొన్ని రాష్ట్రాల పి. సి. సి. ల పరిస్థితిని తాను వర్కింగ్ కమిటీకి వివరించానని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

కొద్ది రోజుల క్రితం మాజీ ఒరిస్సా ముఖ్య మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ జగజీవన్‌రామును రాసిన లేఖను వర్కింగ్, కమిటీ పరిశీలించిందన్న వార్తను ఆయన తిరస్కరించారు. అయితే పార్టీ నాయకత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని, తాను పార్టీ నుండి వెళ్ళిపోతానని దిదిరించిన సభ్యులపై చర్య తీసికోవలసిన అవసరంలేదని తెలుస్తుంది.

సమావేశానికి ఆహ్వానితులుగా వచ్చిన ఒరిస్సా పి. సి. సి. అధ్యక్షులు శ్రీ నిల్మణి రౌతరాయ్ పార్టీలోని తగాదాలను వివరించి దానికి తమ లక్ష్యాన్నుకూడా దర్శింపజేయగా తగాదాలను శ్రీ పట్నాయక్ కాంగ్రెస్ సభ్యత్వాన్ని తిరస్కరిస్తూ పి. సి. సి. ఏకగ్రీవంగా నిర్ణయించడమే మూలకారణమని శ్రీ రౌతరాయ్ వర్కింగ్ కమిటీకి వివరించాని తెలుస్తుంది.

రౌతరాయ్ అభ్యర్థనపై శాంతివరకూ ఏ నిర్ణయం తీసుకోలేదు జగజీవన్‌రామ్ అన్నారు.

పంజాబ్ పి. సి. సి లోని విభేదాలను గురించి సమావేశానికి తాను వివరించానని, రేపు పంజాబ్ నాయకులతో మాట్లాడిన తర్వాత విభేదాలు తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా జగజీవన్‌రామ్ తెలిపారు.

ఉత్తర ప్రదేశ్ చరణ్‌సింగ్ మంత్రి వర్గంలో చేరేవిషయంలో కాంగ్రెసుకేమీ యిబ్బందిలేదని ఆయన అన్నారు. అయితే మంత్రివర్గంలో పార్టీ ఎప్పుడు చేరుతుందో ఆయన చెప్పలేదు. కాంగ్రెసులో భారతీయ క్రాంతిదళ్ విలీనానికి సంబంధించిన విషయంలో జరిగిన అభివృద్ధిని సమావేశం పరిశీలించినట్లు తెలుస్తుంది. భారతీయ క్రాంతిదళ్‌లోని 'అత్యధిక మెజారిటీ' కాంగ్రెస్‌లో విలీనానికి సిద్ధంగావుందని జగజీవన్‌రామ్ అన్నారు.

త్రిపుర పార్టీలో కూడా విభేదాలున్నాయనీ, త్వరలో వాటిని పరిష్కరించేందుకు కృషిజరుగుతుందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి సలహా కమిటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

దేశంలోని వివిధ ప్రాంతాలలో పార్టీ కార్యక్రమాన్ని చురుకుగా కొనసాగించడం కోసం కాంగ్రెస్ అధ్యక్షునికి సంప్రదించేందుకు 5 నుండి 6 గురు సభ్యులతో ఒక చిన్న కమిటీ ఏర్పాటు చేయబడుతుంది.

కాంగ్రెసువర్కింగ్ కమిటీ, అధ్యక్షులు శ్రీ జగ్జీవన్‌రామ్ సలహాపై యీ నిర్ణయం నెరవేరుతోంది.

మూడు నెలల తర్వాత తిరిగి సమావేశమైన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మూడు గంటలపాటు పార్టీ పరిస్థితిని చర్చించింది. పార్టీని తిరిగి పని చేయించటానికి తక్షణ చర్యలు తీసుకోవాలనీ, ముఖ్యంగా పార్టీ నాయకుల్లో విరాళ వచ్చినట్లే చుట్టూ పని చేయుండాలని సమావేశ అభిప్రాయపడింది.

విపక్షనాయకుల సంప్రదింపులలో పున్న కొన్ని సి. సి. సి. ల నాయకులుగల రాష్ట్ర వ్యవహారాలపట్ల కొందరు సభ్యులు తమ విచారాన్ని వెలిబుచ్చారని తెలుస్తోంది. ఈ సందర్భంలో రాజ్యసభ ఎన్నికల ఫలితాల వల్ల కొన్ని రాష్ట్ర పార్టీల్లో బర్యతలేదని వెల్లడయిందని కొందరు సభ్యులన్నారని తెలుస్తుంది.

సమావేశానంతరం శ్రీ జగజీవన్‌రామ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాజ్యసభ ఎన్నికల ఫలితాలపై కేంద్ర పార్లమెంటరీ బోర్డు నివేదిక వర్కింగ్ కమిటీకివ్వబడిందన్నారు.

ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించిన వారిపై చర్య తీసుకునే సమస్యను సమావేశం పరిశీలించిందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, 'దర్యాప్తు నిర్ణయించేది పార్లమెంటరీ బోర్డు నవి' అని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాలను సమీక్షించిన పార్లమెంటరీబోర్డు, త్వరలో ఈ చర్య తీసుకునే సమస్య పరిశీలించ వచ్చునని, ఈ విషయంలో వర్కింగ్ కమిటీ వారికేమీ హామీలేదని అన్నారు.

వర్కింగ్‌కమిటీ వివిధ రాష్ట్రాల రాజకీయ పరిస్థితిని, ముఖ్యంగా పి. సి. సి. ల లో విభేదాలున్నాగాని రాష్ట్రపరిస్థితులనుసమీక్షించింది.

కొన్ని రాష్ట్రాల పి. సి. సి. ల పరిస్థితిని తాను వర్కింగ్ కమిటీకి వివరించానని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

1950 నుండి 18 సంవత్సరాలలో దాదాపు 724 కోట్ల రూపాయల విదేశ ఎగుమతుల్ని, 3 వేల కోట్ల రూపాయల విదేశీ ఆహార పదార్థాల్ని దిగుమతి చేసుకున్నామన్న విషయం తాను మంత్రివర్గాల చేపట్టినప్పుడు, తెలిసి పై విధంగా దేశముణ్ణి ప్రగతిపథం తప్ప తనకు మార్గాంతరం లేదని అభిప్రాయపడినమంత్రిగన్నారు.

దేవుడా అమెరిక

మందుల ధరల తగ్గింపుపై త్వరలో ప్రభుత్వ ప్రకటన

లోక్‌సభలో పెట్రోలియం మంత్రి హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

మందుల ధరల తగ్గింపు విషయమై కొద్ది రోజులలో ప్రభుత్వం ప్రకటన గావిస్తుందని పెట్రోలియం రసాయనాల మంత్రి డాక్టర్ త్రిగుణసేన నేడు లోక్‌సభలో హామీనిచ్చారు.

మంత్రిత్వశాఖ బడ్జెట్ డిమాండ్లపై రెండు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ఆయన పైవిధంగా తెలిపారు.

ప్రమత్తంతో మందుల ఉత్పత్తిదారుల చర్చల సందర్భంగా, ఉత్పత్తిదారులు తమంతటతాము ధరలను 22 శాతం నుండి 25 శాతం వరకు తగ్గించుకోవటానికి సంసిద్ధులను ప్రకటించారని మంత్రి తెలిపారు.

స్వదేశీ ఉత్పత్తిదారులు, చిన్నతరహా ఉత్పత్తిదారుల ప్రయోజనాలకన్నా వివిధ దారులకు సదుపాయం చేసే విధంగా ప్రభుత్వం కొత్తవిధానం ఉంటుందని మంత్రి చెప్పారు.

విదేశీ సూనెలున్ని కర్మాగారాల జాతీయకరణ, సూనెలున్ని ఒప్పందాల పునర్వ్యవస్థీకరణ, ఋషీకేష్‌లోని, యాంటిబయోటిక్ ప్రభుత్వరంగ పరిశ్రమ, ఎరువుల విధానం తదితర విషయాలను గూర్చి మంత్రి ప్రస్తావించారు.

దేశంలో సూనె పరిశ్రమ అభివృద్ధి కావటానికి వీలుగా విదేశీ సూనె కంపెనీలతో ఒప్పందాలు ఉభయులకూ లాభదాయంగా ఉండేవిధంగా పునర్వ్యవస్థీకరించబడతాయని మంత్రి చెప్పారు.

ప్రైవేటు సూనె కంపెనీలను జాతీయం చేసే విషయంపై ప్రభుత్వానికి ఆసక్తిలేదని మంత్రి అన్నారు.

వచ్చే సంవత్సరంలో కిరసనాయిలు విషయమై కూడా దాన్ స్వయం సమృద్ధిని సాధించగలదని ఆశిస్తున్నారు.

కోయాలి, కొబ్బరి సూనె తున్ని కర్మాగారాల ఉద్దేశ్యక్తి పెంచబడుతుందన్నారు. హోల్డియాలో కొత్త శుద్ధి కర్మాగారం వస్తుందని, మద్రాసు కర్మాగారం ఉత్పత్తిని ప్రారంభిస్తుందని చెప్పారు.

ప్రభుత్వ రంగంలోని భారత సుందుర పార్మస్యూటికల్స్ సంస్థ 67-68 లో 2 కోట్ల 32 లక్షల 64 వేలు, 68-69 లో 6 కోట్ల 5 లక్షల 59 వేలు నష్టం పొందటం వాస్తవమేనని మంత్రి అంగీకరించారు.

గతకొద్ది నెలల్లో వచ్చిన ప్రోత్సాహకమైన పరిణామాలంగా మన కొత్తజట్టు, సాంకేతికవేత్తలు రెండు సంవత్సరాలలో ఈ నష్టాన్ని పూడ్చగలరని తాను ఆశిస్తున్నానన్నారు.

హైదరాబాద్‌లోని సింథిటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ, ఋషీకేష్‌లోని యాంటిబయోటిక్స్ లను మూసివేసే సమస్యే లేదని మంత్రి స్పష్టంగానిచ్చారు.

గత సంవత్సరం తాను ఋషీకేష్‌ను చూడటానికి వెళ్ళినపుడు అక్కడి సమస్యలు తనకు గందరగోళం కలిగించాయన్నారు. ప్రతిభావంతులైన ఇంజనీర్లు, సైంటిస్టులు పూర్తిగా అవినీతి వాతావరణాన్ని గమనించారన్నారు.

1969 లో సవివరంగా చర్చించి, పరిశీలించిన అనంతరమే సోవియట్ సహకారాన్ని పొందాలన్న నిర్ణయం గావించబడిందన్నారు.

రష్యన్లు అందించిన సాంకేతిక సౌకర్యాల ప్రాతిపదికపై భారత శాస్త్రజ్ఞులు, సాంకేతికవేత్తలు అభివృద్ధిపర్చే విషయమై అందవలసిన రాబడులను ఇస్తున్నారన్నారు.

నిండిక్ మందుల కర్మాగారంలో 'ఫెనాసిటిన్' అనే మందు ఉత్పత్తిని సోవియట్ నిపుణులు సోవియట్ స్థాయికి అనుగుణంగా మొదట ఏర్పరచగా దాన్ని భారత స్థాయికి భారత శాస్త్రవేత్తలు అభివృద్ధి పరిచారని మంత్రి ఉదాహరణగా చెప్పారు. సర్జికల్ కర్మాగారశాలలో పటుంబ నియంత్రణ పరికరాలను పూర్తిగా భారతీయ శాస్త్రవేత్తలే రూపొందించారని మంత్రి అన్నారు.

సూనె త్రవ్వకాలు

సూనె త్రవ్వకాలకు సంబంధించి ఎన్నో ఇతరదేశాలు సహాయానికి ముందుకొస్తున్నాయని, అయితే దేశప్రయోజనాలదృష్ట్యా ఒకనిర్ణయాన్ని రెండు నెలల్లో ప్రభుత్వం గావిస్తుందని మంత్రి చెప్పారు.

సూనె సహజవాయువుల కమిషన్ పని తీరును సంబంధించి సాంకేతికంగా అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి చెప్పారు.

మధ్యస్థాయి సాంకేతిక వేత్తలకు శిక్షణ ఏర్పాట్లు గావించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తుందన్నారు. వారు పుంటి నిర్వాహకులుగా కూడా కావాల్సి ఉన్నదన్నారు. త్రిపుర, అస్సాం, గంగా తీరప్రాంతాల్లో సూనెకై త్రవ్వకాలు ప్రారంభింపబడున్న దృష్ట్యా ఇవి చాలా అవసరం అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో ధరవాలి. త్రవ్వకం విఫలమవటానికి కారణం సూనె సహజ వాయువుల కమిషన్‌కు అదనపుకైన పరికరాలు లేకపోవడమేనని మంత్రి చెప్పారు. సోవియట్ నుండి ఈ విషయమై తిరిగి 2 వ సారి అభిప్రాయం తెలుపవలసి జరిగిందని మంత్రి చెప్పారు. కమిషన్ త్వరలో తన పరికరాలను సమకూర్చుకొని త్రవ్వకాలను విజయవంతం చేసేందుకు ప్రారంభిస్తుందని మంత్రి సభకు హామీ నిచ్చారు.

తన మంత్రిత్వశాఖకు సంబంధించినంత వరకు ప్రతిభేశం, ప్రపంచ బ్యాంకుతో సహా సంస్థ, తూర్పు పశ్చిమ దేశాలన్నిటితోను సహకార సహకారాలను ఏర్పరచుకుంటుందనీ, ప్రపంచంలోని ఏ శక్తికి తనపై పక్షపాతి చేయలేదనీ మంత్రి అన్నారు.

ఎరువులు

ఎరువులకు సంబంధించి 1950-51 నుండి 68-69 వరకు 723 కోట్ల 71 లక్షల రూపాయల విలువైన ఎరువులను మనదేశం దిగుమతి చేసుకుందని. ఇదివరకే 3 వేల కోట్ల రూపాయల విలువైన ఆహారధాన్యాన్ని దిగుమతి చేసుకుందని తాను మంత్రిత్వశాఖను చేపట్టినప్పుడు తెలుసుకున్నానన్నారు.

1969 నుండి 74 వరకు దాదాపు 1043 కోట్ల రూపాయలను ఎరువుల దిగుమతికి కేటాయించాల్సి ఉంటుందని ప్రణాళికా సంఘం అంచనా వేసిందని కూడా మంత్రి చెప్పారు.

ఎరువుల కర్మాగారాన్ని నిర్మించాక అభివృద్ధి చేయటానికి రెండు, మూడు సంవత్సరాలు పడుతున్నదన్నారు.

ప్రపంచ బ్యాంక్ విపణులు బృందం దేశంలోని ఎరువుల కర్మాగారాలన్నిటినీ దర్శించి కొన్ని దర్శనాలను నిపాయ చేశారనీ 18 కోట్లు రూపాయల ఖర్చుతో తనిపాయులు ఆమోదించ బడ్డాయని మంత్రి చెప్పారు. 384 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రభుత్వ రంగంలో 7 ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించిందని. వీటికి 150 కోట్లరూపాయల విదేశీ మారకం అవసరమవుతుందని మంత్రి అన్నారు.

అయితే హోల్డియాలో తప్పనిసరినవాటిని చేపట్టేందుకు అవసరమైన విదేశీ మారకాన్ని సమకూర్చుకోలేక పోయామని మంత్రి విచారాన్ని వ్యక్తపరిచారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రైవేటు రంగంలో ఆమోదింపబడి రైసన్సులు పొందారు చేయబడిన 10 ప్రాజెక్టులలోను ఒక్కటి మాత్రమే సఫలమైనదని మిగిలినవి విదేశీమారకం పెట్టుబడులు లేనందున విఫలమైనాయని మంత్రి చెప్పారు.

విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వం 1965 లో ఎరువులవిధానంలో మార్పు చేసిందన్నారు. ఈ మార్పు ప్రకారం విదేశీ పెట్టుబడిదారులకు అత్యధిక షేర్ హోల్డింగ్‌లు ఉండటానికి అనుమతించటం ఎరువుల ధరల నిర్ణయం, సంపిటీల విషయమై వారికి స్వేచ్ఛ నివ్వటం జరిగిందన్నారు.

ఎరువులు, ఆహారధాన్యాల వార్షిక దిగుమతి బిల్లులను తగ్గించుకునేందుకు ఎరువుల కర్మాగారాలను పెంచే ఉద్దేశ్యంతో ఈ చర్యలు చేపట్ట బడ్డాయన్నారు.

గోవా ఎరువుల ప్రాజెక్టును అనుమతి నివ్వటంకూడా ఈ పరిస్థితులలోనే జరిగిందని మంత్రి అర్థం చేసుకున్నారు.

పద్దు ఆమోదం

112 కోట్ల రూపాయలకుపైగా ఖర్చుతో కూడిన పెట్రోలియం, రసాయనాలు, గనులు, లోహాల మంత్రిత్వశాఖ బడ్జెట్ డిమాండ్లను లోక్‌సభ నేడు ఆమోదించింది. అంతకు ముందు ప్రవేశపెట్టబడిన అన్ని కోత తీర్మానాలను సభ తిరస్కరించింది.

కొంకణ ప్రాంతంలో కొయనా ఎరువుల ఫ్యాక్టరీ 1973 - 74 లో పనిచేయటం ప్రారంభిస్తుందని మంత్రి డాక్టర్ సేన్ చెప్పారు.

అస్సాంలో భూమి కొనగోలుకు సంబంధించి సూనె సహజవాయు కమిషన్ అధికారులు అవసరానికి వాల్సిన్నదానే ఆర్డినెన్సు జారీ చేయడానికి కమిటీని నియమించారు.

ఈ సందర్భంగా నాటక, నాటిక పోటీలను నిర్వహించవానికి నిశ్చయించాడు. పోటీలలో పాల్గొనే వారి నుండి దరఖాస్తులను స్వీకరించవానికి మే నెల ఆయిదవ తేదీని చివరి రోజుగా నిర్ణయించారు. మే నెల 15 వ తేదీ నుండి ప్రాథమిక పరిశీలన ప్రారంభమవుతుంది.

దరఖాస్తు ఫారాలకు, ఇతర వివరాలకు "కార్యదర్శి, ఆంధ్ర నాటక కళాపరిషత్తు (రిజిస్టర్డు), నర్సారావు బిల్డింగ్సు, ఏలూరు రోడ్డు, విజయవాడ-2" చిరునామాకు వ్రాయవచ్చు.

అనుభవం సమకూరిన వారు తమ అనుభవం దరఖాస్తులో తెల్పింది పునరుద్ధరించుకోవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పరిపూర్ణ సూర్యచంద్రరావు సమావేశాన్ని ప్రారంభించారు. శ్రీ నర్రా గోపాలకృష్ణయ్య సభ్యులకు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు అభివందనతో సమావేశం విజయవంతంగా ముగిసింది.

విజయవాడలో నాటక కళాపరిషత్తు వార్షికోత్సవాలు

జూన్ ఆఖరువారంలో

విజయవాడ, ఏప్రిల్ 13

ఆంధ్ర నాటక కళాపరిషత్తు కార్యనిర్వాహక వర్గ సమావేశం మొన్న ఇక్కడి శ్రీ విజయదుర్గ సంగీత విద్యాస్థిర కళాపరిషత్తులో ప్రెసిడెంటు శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షతన జరిగింది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు కేంద్రకార్యాలయాన్ని విజయవాడలో వుంచటకు తీర్మానించారు.

పరిషత్తు 26 వ వార్షికోత్సవాన్ని జూన్ ఆఖరు వారంలో విజయవాడలో జరపవానికి నిర్ణయించి, ఆహ్వానసంఘాన్ని ఏర్పాటు చేయడానికి కమిటీని నియమించారు.

ఈ సందర్భంగా నాటక, నాటిక పోటీలను నిర్వహించవానికి నిశ్చయించారు. పోటీలలో పాల్గొనే వారి నుండి దరఖాస్తులను స్వీకరించవానికి మే నెల ఆయిదవ తేదీని చివరి రోజుగా నిర్ణయించారు. మే నెల 15 వ తేదీ నుండి ప్రాథమిక పరిశీలన ప్రారంభమవుతుంది.

దరఖాస్తు ఫారాలకు, ఇతర వివరాలకు "కార్యదర్శి, ఆంధ్ర నాటక కళాపరిషత్తు (రిజిస్టర్డు), నర్సారావు బిల్డింగ్సు, ఏలూరు రోడ్డు, విజయవాడ-2" చిరునామాకు వ్రాయవచ్చు.

అనుభవం సమకూరిన వారు తమ అనుభవం దరఖాస్తులో తెల్పింది పునరుద్ధరించుకోవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పరిపూర్ణ సూర్యచంద్రరావు సమావేశాన్ని ప్రారంభించారు. శ్రీ నర్రా గోపాలకృష్ణయ్య సభ్యులకు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు అభివందనతో సమావేశం విజయవంతంగా ముగిసింది.

షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు సీనియారిటీలు ప్రాధాన్యతలేదని

రాష్ట్ర హైకోర్టు తీర్పు

హైదరాబాదు, ఏప్రిల్ 14

షెడ్యూలు కులాలకు చెందిన అభ్యర్థులకు సీనియారిటీ విషయంలో ప్రాధాన్యత నివ్వటానికి ప్రభుత్వానికి అధికారం లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తీర్పు చెప్పింది.

తంతి తపాలాశాఖలో అయిదుగురు ఉద్యోగులు వేసిన రిట్ దరఖాస్తులను పరిష్కరిస్తూ హైకోర్టు పై విధంగా తీర్పుచెప్పింది. ఉద్యోగంలో నియమించేటప్పుడు మాత్రమే ప్రాథమిక స్థితిలో షెడ్యూలు కులాలకు చెందినవారికి ప్రాధాన్యత యివ్వటానికి రాజ్యాంగంలో అనుమతి వుందని అతడవారి సీనియారిటీ విషయంలో వారికి ప్రాధాన్యత ఇవ్వటానికి ప్రభుత్వానికి అధికారంలేదని హైకోర్టు తీర్పుచెప్పింది.

షెడ్యూలు కులాల తరగతులకు చెందిన అభ్యర్థులకు సీనియారిటీనిస్తూ 1963 లో భారత ప్రభుత్వం గావించిన నోటిఫికేషన్‌కు విద్యాధికుల సవాలు చేశారు.

విద్యాధికులు తరిగి సీనియారిటీ నివ్వాలని తపాలాశాఖ అధికారికి కోర్టు ఆదేశాన్ని గావించింది.

మిరాజ్-కొల్హాపూర్ బ్రాడ్‌గేజ్ లైను

నవంబరులో ప్రారంభం

హుబ్లీ, ఏప్రిల్ 14

దక్షిణ మధ్యరైల్వేలోని మిరాజ్ - పూనా మిరాజ్ - కొల్హాపూర్ మధ్య బ్రాడ్‌గేజ్ లైన్లను నవంబరులో ప్రారంభించబడుతుందని హుబ్లీ విభాగం డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ గితేశ్ తెలిపారు.

ఆయన నేడిక్కడ జరుగుతున్న 15 వ రైల్వే వారోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ, ఈ లైన్లను తెరచిన తర్వాత, కొల్హాపూర్ నుండి పూనా, బొంబాయిలకు నేరుగా పోయే బండ్లు ప్రవేశ పెట్టబడతాయని, ఇందువల్ల ప్రయాణం తక్కువ అవటమే కాకుండా పూనా, మిరాజ్‌ల వద్ద బండ్లు మారే అవసరం వుండదని చెప్పారు.

కార్మికుల బీమా-పెన్షన్ పథకం

ఈ సంవత్సరంనుంచే అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

పారిశ్రామిక కార్మికులకోసం కుటుంబ పెన్షన్ పథకం, బీమాపథకం ఈ సంవత్సరంలోనే అమలుజరుపబడతాయని, కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ ప్రకటించారు. పార్లమెంటు సంప్రదింపుల కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

ఈ పథకం అమలు కయ్యే ఖర్చులో మూడింట ఒక వంతును, పరిపాలనా వ్యయ భారాలు కయ్యే మొత్తం ఖర్చును కేంద్రం భరిస్తుందని కూడా ఆయన చెప్పారు.

ఇందుకోసం, బడ్జెట్‌లో రు. 2.15 కోట్ల నిధులు కేటాయించబడినాయి.

గ్రాట్యుటీ పథకం

బొగ్గు గనులలోని కార్మికులకు గ్రాట్యుటీ పథకం అమలు జరపవాన్ని ప్రభుత్వం సూత్రప్రాయంగా సమ్మతించిందనీ, ఆ విషయమై ప్రభుత్వం త్వరితగతి పరిశీలిస్తున్నదని స్టీల్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రకటించారు.

అపోలో యాత్రికుల తిరుగు ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

నమ్మకాలలోని అమెరికా నౌకలన్నీ నిర్ధారంగా పుంచబడ్డాయి.

ప్రార్థనలు

అపోలో-13 నౌకలోని చోదకులు సురక్షితంగా భూమికి చేరాలని అమెరికాలో రాత్రి ప్రార్థనలు చేశారు.

సంప్రదింపుల కమిటీ

అపోలో నౌక క్రిందకు దిగేంతవరకు ప్రతి 8 గంటలకొకసారి పరిస్థితిని సమీక్షించి నిర్ణయాలు తీసుకొనేందుకు నిపుణుల సంప్రదింపుల కమిటీని నాసా అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ థామస్ ఏర్పాటు చేశారు.

శుక్రవారంనాడు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరగలరని గట్టిగా అనిపిస్తున్నదని ఆయన చెప్పారు.

విదేశాల సహాయం

అపోలో 13 నౌకను, అందులోని వ్యోమగాములను పైకి తీయడానికి ఎప్పుడు అవసరమైతే అప్పుడు విదేశాల సహాయం కోరతామని అమెరికా ప్రభుత్వం నేడు తెలిపింది.

నిక్సన్ ఆశాభావం

అపోలో-13 అంతరిక్ష యాత్రికులు సురక్షితంగా భూమికి తిరిగి చేరగలరని తాను గట్టిగా విశ్వసిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడు రాత్రి చెప్పారు.

వ్యోమగాముల క్లిష్టపరిస్థితి నాసా అధికారులు ఆయనకు వివరించారు. నిక్సన్ గోడార్డ్ అంతరిక్ష ప్రయోగశాల కేంద్రానికి వచ్చి స్వయంగా సమాచారం తెలుసుకున్నారు.

ఈ సంక్షోభ సమయంలో భూతలకేంద్రం లోని సిబ్బంది చేస్తున్న కృషిని నిక్సన్ ప్రశంసించారు.

నిక్సన్‌తో పాటు, అపోలో 11 లో చంద్రుడిపైకి వెళ్ళి వచ్చిన కాలిన్స్ కూడా వున్నారు. ప్రస్తుతం కాలిన్స్ పబ్లిక్ వ్యవహారాల సహాయ మంత్రిగా వున్నారు.

బొగ్గు పులుసు వాయువు

అపోలో-13 నౌకలో గత రాత్రి బొగ్గు పులుసు వాయువు స్థాయి పెరిగడం ఆరంభించింది.

బొగ్గు పులుసు వాయువును బాగా చేయడానికి లిథియం ఒక యంత్రాన్ని సృష్టించుకోవలసిందిగా భూతల కేంద్రం నుండి సూచన లివ్వారు.

ఈ సమస్య కూడా పరిష్కారమైనట్టు తాజావార్త తెలుపుతున్నది.

విద్యాశాఖకు తక్కువ కేటాయింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ఏ ప్రణాళికలోనూ కేటాయించనంత తక్కువగా నాల్గవ పంచవర్ష ప్రణాళికలో విద్యాశాఖకు అత్యంత తక్కువ మొత్తాన్ని కేటాయించారని విద్యాశాఖ 1969-70 వార్షిక ప్రణాళిక నివేదికలో పెర్కొనబడినట్లు జరిగింది.

ఇదివరకు అమల్లోనున్న నాల్గవ ప్రణాళికలో విద్యాశాఖకు రు 810 కోట్లు కేటాయించబడింది. నాల్గవ ప్రణాళిక మొత్తంలో యిది 5.8 శాతం.

కేంద్ర రంగంలో అంతగా కోత విధింపు జరగలేదు. ముప్పయిదూ లోని రు. 326 కోట్లకు బదులుగా రు. 271 కోట్లను ప్రస్తుతం కేటాయించబడు జరిగింది.

ప్రాథమిక విద్యపై ప్రధానంగా కోత విధింపబడింది. దానితోబాటు గుణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలపై గూడ కోత విధింపబడింది.

రాజ్యాంగ ప్రకారం విద్యాశాఖపై రాష్ట్రాలకు అధికారం వున్నది. రాష్ట్రాలనుండి యీ అధికారాన్ని తొలగించి కేంద్రం, రాష్ట్రాలకు సంయుక్తంగా అధికారాలు కేటాయించుటకు రాజ్యాంగాన్ని మార్చుచేయాలని ప్రముఖ వర్గాలు భావిస్తున్నాయి. అయితే భవిష్యత్తులో యిలాంటి మార్పు జరిగే అవకాశం లేదు.

అంతేకాక రాజ్యాంగ బద్ధంగా అధికారాలు వుంటే కేంద్రం ఒక సూచన విద్యా విధానాన్ని అమలు చేయవచ్చు.

కేంద్రం జారీచేసిన జాతీయ ఆర్థిక విధానాన్ని రాష్ట్రాలు, అమోదించాలని కేంద్రప్రభుత్వం విజ్ఞప్తి స్తున్నది.

ప్రధానికి బంజారా విద్యాసమాజ్ మెమొరాండం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

హైదరాబాద్ నుండి వెళ్ళిన ఆంధ్రప్రదేశ్ బంజారా విద్యాసమాజ్ ప్రతినిధివర్గ మొకటి నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని ఒక మెమొరాండం సమర్పించారు. అందులో ఈ క్రిందిమాండ్లున్నాయి.

గుంటూరు సుగాలి మిట్ట, వరంగల్‌లో ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించాలి. వెనుకబడిన ప్రజలకు ఉద్యోగావకాశాలు, రిజర్వేషన్లు కల్పించాలి, ఉపకారంగా భూములివ్వాలి. ఆర్థిక ప్రోద్బలం నివ్వాలి.

సుగాలిమిట్టవద్ద బహుళార్థక సాధక సహకారసంఘం స్థాపించాలి. ఉచిత వైద్య బృందం, రాత్రి పాఠశాల ఏర్పరచాలి. నీట వసతితో సత్వరం నూతులు త్రవ్వించాలి.

ప్రధాని శ్రీమతి గాంధి వారి డిమాండ్లను సానుభూతితో పరిశీలిస్తానని హామీ యిచ్చారు.

ప్రతినిధివర్గానికి సహాయ అధ్యక్షులు శ్రీ టి. రమానాయక్ నాయకత్వం వహించారు. (వి. వి.)

పి. యస్. పి లో శేషన్ గ్రూపు విలీనం

తిరువనంతపురం, ఏప్రిల్ 14

కేరళలో శ్రీయుతులు శేషన్, మాదరన్ నాయర్ నాయకత్వానున్నబి. యస్. పి గ్రూపు పి. యస్. పి లో విలీనం కావచ్చునని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఏప్రిల్ 17 వ తేదీన ప్రత్యేకంగా జరిగే రాష్ట్రస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకోనున్నారని విడిపోయిన బి. యస్. పి. గ్రూపు నాయకులు పాత్రికేయులందరికన్నా నాయర్ తెలిపారు.

బి. యస్. పి. ప్రస్తుత నాయకత్వంపట్ల అవిశ్వాసాన్ని వ్యక్తపరిచాక ఆ సమావేశంలో తీర్మానం చేస్తానని తాను అన్నారు.

అవిశ్వాసాన్ని వ్యక్తపరచడమేగాక, అధ్యక్ష మీనన్ మంత్రి వర్గంపట్ల అనుసరించాల్సిన వైఖరిని గురించి, అఖిలభారత పార్టీలో విలీనమయ్యే సమస్యను గురించి ఆ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

పి. యస్. పి లో విలీనం కావడానికే బహుశా పార్టీ ఓటు చేస్తుందని అన్నారు.

శ్రీ అచ్యుతమీనన్ మంత్రివర్గం పట్ల తమ వైఖరిని గురించి ప్రస్తావిస్తూ సమావేశం ప్రభుత్వాన్ని బలపరుస్తుందని ఆశిస్తున్నానని చెప్పారు.

అభ్యర్థనం వచ్చినట్లయితే మంత్రివర్గంలో కొత్తపార్టీ చేరుతుందా అని ప్రశ్నించగా తనకు తెలియదని అన్నారు.

పసూలు కన్నా వ్యయం ఎక్కువ

రైల్వే టిక్కెట్ల తనిఖీలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

తగిన్య సరిహద్దు రైల్వేలో టిక్కెట్లు లేని ప్రయాణీకులవద్ద వసూలుచేసిన డబ్బు కంటే, టిక్కెట్లు తనిఖీగా చేయబడిన వ్యయం ఎక్కువగా వున్నదని, రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. యస్. ఉపధ్యాయ నేటి లోక్‌సభలో చెప్పారు.

ప్రత్యేక టిక్కెట్ల తనిఖీగాలపై 1968-69, 1969-70 లలో చేసిన వ్యయం రు. 3,52,115 లు. రు. 3,25 110 లని టిక్కెట్లులేని ప్రయాణీకులవద్ద ఈ రెండు సంవత్సరాలలో వసూలు చేసిన మొత్తం రూ. 3,22,567 లు, రూ. 2,01,871 లు అని ఆయన తెలిపారు.

ఉత్తమ మోత్తమ ట్రాన్సిస్టరు



మల్టీబాండ్
మీడియం వేవ్ ఇండియా
25 మీటర్ బాండ్ స్ప్రెడ్
రు. 125.00



మల్టీబాండ్
2 బాండ్లు
రు. 175.00

అయోధి మర్ఫీ ట్రాన్సిస్టరే



మల్టీబాండ్
2 బాండ్లు
రు. 220.00



మల్టీబాండ్
3 బాండ్లు
రు. 283.00

అన్నివిధాలా

మర్ఫీ ట్రాన్సిస్టరును కావలసినది, పెద్దదైనా అర్పి చెప్పు.
ధరలు ఎక్కైజు పన్నుతో సహా. అమ్మకపు పన్ను అదనం.

ఉత్తమ శబ్దం, ఉత్తమ పరికల్పన, సముచిత మూల్యం



భారతదేశపు అత్యధునాతన ట్రాన్సిస్టరు కర్మాగారంలో తయారుచేయబడినది...
ప్రతి మర్ఫీ ట్రాన్సిస్టరు, రేడియో నిర్మాణంలో 21 సంవత్సరాల పరిశోధన, అనుభవం.
సాంకేతిక నైపుణ్యం ప్రతిబింబించే అత్యుత్తమ ట్రాన్సిస్టరే.
1,00,000 కంటైగా. విదేశాలలో అమ్ముడుపోయాయి మర్ఫీ ట్రాన్సిస్టర్లు, రేడియోలు.
వాస్తవానికిది, మర్ఫీయొక్క ఉత్తమ కార్యశీలతకొక నిజమైన నిదర్శనం.

మర్ఫీ ఇంటిలో అందరి ఆమోదముపరు!

ఆత్యంతత సమృద్ధితోబాటు ఈ బొమ్మ దేనిని తెలియజేస్తుంది!



ప్రపంచమంతటా ప్రజల కోసం అత్యంత సమృద్ధిగా పండ పండించుటకు నిష్ఠతో పనిచేసే మానవులు మరియు యంత్రములు, భూమి మరియు భూమి పుత్రుల విషయమును ఈ పై చిత్రము తెలియచేస్తుంది. ఇంతేగాక, కిర్లోస్కర్ పర్టిలైజర్, డైస్టర్, డీసెల్ ఎంజిన్ వంటి వ్యవసాయ యంత్రములను గురించి తెలియజేస్తుంది. వీటివలన ఇదివరకు ఎప్పటికన్నా తొందరలో పొలములకు నీటి సరఫరా అయగుతుంది.

○ భారతదేశములో ప్రతి ఇద్దరు వ్యవసాయదారులలో ఒకరు కిర్లోస్కర్ ఎంజిన్‌ను వాడుతున్నారు.

○ భారతదేశములో ఉత్కృష్టమైన డీసెల్ ఎంజిన్లను తయారుచేసే అన్నిటికంటే పెద్ద ఉత్పాదకులచే తయారుచేయబడుచున్నవి.

Kirloskar

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్,
రజిస్టర్డ్ ఆఫీస్ : ఎల్విన్‌స్టన్ రోడ్,
కిర్కీ, పూనా-3 (ఇండియా)

TOH & SAY/KO-49/69 E TEL

(R) "Registered User-Kirloskar Oil Engines Ltd., Poona-3"

విజయవాడలో లెనిన్ శత జయంతి ఉత్సవాలు

విజయవాడ, ఏప్రిల్ 15

లెనిన్ శత జయంత్యుత్సవాలు ఏప్రిల్ 16 నుండి 22 వరకు విజయవాడలోనూ పరిసరాలలో (గ్రామాలలో) జరుగుతాయి. 16 వ తేదీ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం, 17 వ తేదీ సింపోజియం, 18 వ తేదీ సెమినార్, 19 వ తేదీ మైత్రి దినం, 21 వ తేదీ కవి సమ్మేళనం, 21 వ తేదీ బాల మహిళల ఉత్సవం, 22 వ తేదీ మహోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినాయి.

యీ కార్యక్రమాలలో, అన్ని పార్టీల నాయకులతో పాటు, కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్. రావు, డాక్టర్ ఉప్పల లక్ష్మణరావు, సిపి నటులు గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీమతి చిరంజీవిని తదితరులు 22 వ తేదీ మహోత్సవం సందర్భంగా గాంధీజీ మున్సిపల్ హైస్కూల్లో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర మంత్రి శ్రీ కక్కిలాదరెడ్డి సిపి నటులు కె. జగయ్య, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, మార్క్సిస్టుపార్టి నాయకులు ఉద్దరాజు రామం, తమ్మిన బాలరాజు, రాజ్యసభ సభ్యులు కొడాలి శ్రీనివాసరావు, కె. యల్. యన్. ప్రసాద్, తదితరు ప్రముఖులు పాల్గొని పాల్గొంటున్నారు.

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో బహిరంగ సభలు కూడా జరుగుతాయి.

జార్జి ఫెర్నాండెజ్‌కు తిరిగి అస్వస్థత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

సంయుక్త సోషలిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు తలపై తగిలిన గాయాలవల్ల తిరిగి తలదాచ్చి రాగా ఆయనను నేడుఆస్పత్రిలో చేర్చారు.

పి. యస్. పి లో విలీనం కావడానికే బహుశా పార్టీ ఓటు చేస్తుంది

అన్నారు

తిరువనంతపురం, ఏప్రిల్ 14

కేరళలో శ్రీయుతులు శేషన్, మాదరన్ నాయర్ నాయకత్వానున్నబి. యస్. పి గ్రూపు పి. యస్. పి లో విలీనం కావచ్చునని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఏప్రిల్ 17 వ తేదీన ప్రత్యేకంగా జరిగే రాష్ట్రస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకోనున్నారని విడిపోయిన బి. యస్. పి. గ్రూపు నాయకులు పాత్రికేయులందరికన్నా నాయర్ తెలిపారు.

బి. యస్. పి. ప్రస్తుత నాయకత్వంపట్ల అవిశ్వాసాన్ని వ్యక్తపరిచాక ఆ సమావేశంలో తీర్మానం చేస్తానని తాను అన్నారు.

అవిశ్వాసాన్ని వ్యక్తపరచడమేగాక, అధ్యక్ష మీనన్ మంత్రి వర్గంపట్ల అనుసరించాల్సిన వైఖరిని గురించి, అఖిలభారత పార్టీలో విలీనమయ్యే సమస్యను గురించి ఆ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

పి. యస్. పి లో విలీనం కావడానికే బహుశా పార్టీ ఓటు చేస్తుందని అన్నారు.

శ్రీ అచ్యుతమీనన్ మంత్రివర్గం పట్ల తమ వైఖరి

EDUCATIONAL

Account test-Andhra Pradesh for special & Departmental tests - summaries & previous years questions/Answers available. Prospectus free - Apply to: Account test institute Egmore, Madras-8.

కామన్స్ టీస్ (ఇండియా) లిమిటెడ్
డి. టి. రావు సందు : గవర్నరుపేట
విజయవాడ-2

షేరు హోల్డర్లకు నోటీసు

డాక్టరు డి. సుబ్బారావుగారి పూర్తి కాలపు డైరెక్టరుగా నియమించుటకు. కంపెనీ లా చట్టము. 1956 చెప్పను నెం. 268, 269 & 198 క్రింద కేంద్రప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టుటకు తీర్మానించుట మైనది.

డైరెక్టర్లబోర్డు ఆనుమతితో,
డాక్టరు డి సుబ్బారావు,
చైర్మన్.
విజయవాడ. 15.4.70.

బెంగాల్‌లో పాతఐక్యసంఘటన పునరుద్ధరణ సాధ్యంకాకపోతే మధ్యంతర ఎన్నికలే శరణ్యం

— 8 పార్టీల స్పష్టీకరణ

కలకత్తా, ఏప్రిల్ 14

వచ్చిన బెంగాల్ రాజకీయ సంక్షోభ వివారణకు పాత ఐక్యసంఘటనను పునరుద్ధరించడం సాధ్యపడకపోతే మధ్యంతర ఎన్నికలే ఏకైక నమస్కార మార్గమని, పాత ఐక్యసంఘటనలోని 8 భాగస్వామ్య పార్టీలు నియమించిన నలుగురు సభ్యుల కమిటీ యాపొందించిన తీర్మానంలో పేర్కొనబడింది.

ఈ ముసాయిదా తీర్మానాన్ని పరిశీలన కోసం 8 పార్టీలకు సమర్పించారు.

ఐక్య సంఘటనలోని 8 పార్టీలు ఏప్రిల్ 20 వ తేదీన సమావేశం కావలసి ఉంది.

ఈ ఎనిమిది పార్టీల కలయిక, సంఘటన కాదనీ, వీరిపోయిన ఐక్యసంఘటనను పునరుద్ధరించే ఉద్దేశంతో మాత్రమే ఇవి ప్రస్తుతం కృషి చేస్తున్నవని కూడా అందులో పేర్కొన్నారు.

ఐక్యసంఘటన విచ్ఛిత్తికి బంగ్లాకాంగ్రెస్ చాలావరకు బాధ్యత వహిస్తుందన్న అభిప్రాయం కూడా ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

అయితే, మార్క్సిస్టుపార్టీకిగాని, బంగ్లా కాంగ్రెస్‌కుకాని ప్రాతినిధ్యం లేకుండా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆలోచనీయమేకాక, అసాధ్యం కూడా. సంఘటనలోని కొన్ని పార్టీలకు మినహాయించి, తుదకు కాంగ్రెస్ మద్దతుతో నైనాసరే మార్క్సిస్టుపార్టీ ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నం ఆ పార్టీని చిన్నపుబోతరిని తెలియచేస్తున్నదని ఆ తీర్మానం ప్రకటించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెసునుంచి ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ సహాయాన్ని పొందడం ఆలోచనీయం కానేకాదని 8 పార్టీలు రూపొందించిన ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

మార్క్సిస్టుపార్టి కలయికతో ఐక్యసంఘటన పునరుద్ధరించనందే అవకాశంలేదని కొన్ని పార్టీలు లవిస్తున్నప్పటికీ, సంఘటన పునరుద్ధరణవల్ల మార్క్సిస్టుపార్టీ అనుకూలతను ప్రదర్శిస్తే, ఐక్యసంఘటన పునరుద్ధరణ విషయమై పరిశీలించడం జరగుతుందని ఆ ప్రకటన పేర్కొంటుంది.

మార్క్సిస్టులు సృష్టించిన బీభత్సం

అజయ్ ముఖర్జీ ప్రకటన

మార్చి 17 న, మార్క్సిస్టు పార్టీ బలప్రయోగంతో నిర్వహించిన హర్తాళ్ సందర్భంగా 34 మందు ప్రాణాలు బలి అయ్యాయనీ, దారుణమైన రక్తపాతం జరిగిందనీ, అకారణంగా ప్రస్తుతం మార్క్సిస్టుపార్టీవల్ల ప్రజలకు ఏ నష్టంపుకలుగుతున్నదని నష్టమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ఎడిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ చెప్పాడు.

బ్రిటిష్ హయాంలో జరిగిన బీభత్సం కంటె 13 మాసాల ఐక్యసంఘటన ప్రభుత్వ కాలంలో మార్క్సిస్టు పార్టీ సృష్టించిన బీభత్సమే వంద రెట్లు అధికమైందని శ్రీముఖర్జీ అన్నాడు.

రాష్ట్రపతి పాలన, ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించిందని కూడా ఆయన ప్రకటించాడు.

సుశీల్ ధారా ప్రకటన

పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతానికి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే సమస్యే లేదనీ, ఒకవేళ అటువంటి ప్రతిపాదన ఏదైనా వస్తే, ఆ విషయమై అప్పుడు మేము పరిశీలిస్తామని బంగ్లా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ ధారా నేడిక్కడ పేర్కొన్నారు. విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విషయాన్ని వ్యక్తం చేశాడు.

అధికార కాంగ్రెసుతో తమ పార్టీకి వున్న సంబంధాలు చెడిపోలేదనీ, అయితే కాంగ్రెసులో తమ పార్టీ విలీనమయ్యే ప్రతిపాదన ఏదీ లేదనీ, అలా కావడానికి తాము రాజీపడ మూర్ఖులం కాదనీ శ్రీ సుశీల్ ధారా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియచేశారు.

గాయాలవల్ల 6 గురి మృతి

బోధ్ పూరు వద్ద

ధారా, ఏప్రిల్ 16

బోధ్‌పూరుకు సమీపాన గంటకు 70 మైళ్ళ వేగంతో వీచిన గాలివలన 6 గురు మృతిచెందారు. 30మంది గాయపడ్డారు. [illegible] కార్యక్రమాల నిమిత్తం అతిథులు [illegible] వెళ్ళారు.

కార్మిక రంగంలో అశాంతి : '69-70 వార్షిక నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

1969 లో కార్మిక సంబంధాలు అశాంతితోనే కొనసాగాయని, కార్మిక - ఉద్యోగ మంత్రిత్వశాఖ 1969-70 వార్షిక నివేదిక తెలియజేసింది.

1969 లో సమ్మెలు, లాకౌట్ల వలన 16.68 మిలియన్ల శ్రమదినాలు పోయాయని అయితే ఇది 1967 - 1968 సంవత్సరాల్లో కంటె తక్కువేననీ నివేదిక తెలిపింది.

మొత్తం పోయిన శ్రమదినాల్లో 1.83 మిలియన్లు కేంద్ర రంగం పరిశ్రమలో మిగిలిన 14.85 మిలియన్ల దినాలు రాష్ట్ర పరిశ్రమల్లో నష్టపోవటం జరిగింది. పోయిన 5 సంవత్సరాలలో నష్టపోయిన శ్రమదినాల సంఖ్య మిలియన్లలో ఇలా ఉంది:

1964 లో 7.72, 1965లో 6.90, 1966 లో 13.85, 1967 లో 17.14, 1968 లో 17.24.

1969 - 70 కాలంలో కేంద్రరంగ పరిశ్రమల్లో ముఖ్యంగా పోర్ట్స్ అండ్ డాక్స్, గని పరిశ్రమల్లో మేనేజ్‌మెంటు కార్మికుల మధ్య సంబంధాలు ఏమీ బాగాలేవు.

ఒక్క పోర్ట్సు అండ్ డాక్స్‌లోనే 4 లక్షల శ్రమ దినాలు పోయినాయి 85 సమ్మెలు ఒక లాకౌటు జరిగాయి. బొగ్గుగనుల్లో నయితే 153 సమ్మెలు. 5 లాకౌట్లు జరిగాయి. 6.25 లక్షల శ్రమదినాలు పోయాయి.

1969 సెప్టెంబరులో బెంగాల్లోని అన్ని టెక్స్‌టైల్ మిల్లుల కార్మికులు నిరవధిక సమ్మె వలన నెలపాటు స్తంభించి పోయాయి.

మల్లిఖార్జున్ ప్రభృతులకు బెయిల్ నిరాకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 14

ప్రత్యేక తెలంగాణా విద్యార్థి నాయకులు శ్రీ మల్లిఖార్జున్‌కు మరికొంతమంది విద్యార్థులకు నగర మెజిస్ట్రేటు బెయిలు యివ్వడానికి నేడు నిరాకరించారు.

హింసాకాండను సృష్టిస్తున్నారని శ్రీమల్లిఖార్జున్ ప్రభృతులను గత నెలలో అరెస్టు చేశారు.



సంఘద్రోహులను శిక్షించే అధికారం ప్రభువులకేకాదు. ప్రజలలోప్రతి ఒక్కరికి వుంది.
జాతిమతవిభేదాలకు స్థానములేదు. అందరూ ఒకటే. ఒకటేజాతి అదే మానవజాతి
దాని అభ్యుదయమేలోకకళ్యాణం అప్పుడే అది రామరాజ్యమౌతుంది.



జాతీయ అంతర్జాతీయ సమీక్షలకు
వారం వారం
విశాలాంధ్ర
రాజకీయ వార పత్రిక చదవండి

I. V. LENIN
COLLECTED WORKS
(IN FORTYFIVE VOLUMES)

Five new volumes have been planned additionally containing work of Lenin hitherto unpublished in English.

On the occasion of the centenary of V. I. Lenin's birth Progress Publishers, Moscow, offers COLLECTED WORKS OF V.I. LENIN IN FORTYFIVE VOLUMES in English which include most of the writtings of the great leader of the international working class movement.

Each volume contains app. 650 pages — Price Rs. 1-70 (Per volum)

★

Centenary year is the appropriate occasion to possess all the volumes of LENIN COLLECTED WORKS.

Postage Extra — Order with

★

VISALAANDHRA PUBLISHING HOUSE.
Eluru Road Centre. VIJAYAWADA-2
VISALAANDHRA BOOK HOUSE.
Sultan Bazar. HYDERABAD.

ADMARK



విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వేమూరిపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.